జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 12, జులై 2024 || ఎడిటర్ : మూర్తి సుబ్రహ్మణ్యం

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తైతే
# ప్రతి ఎకరాకు సాగునీరు

- టెండర్లు పిలిచి త్వరలోనే పోలవరం ఎడమ కాల్వ పనులు ప్రారంభం
- రూ.800 కోట్లతో మొదటి దశ పనులు చేపట్టి 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు
- కృష్ణా-గోదావరి-పెన్నా-వంశధార నదులను అనుసంధానం
- భగవంతుడు ఇచ్చిన శక్తితో మీ రుణం తీర్చుకుంటా
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించింది
- అసమర్థతతో మూడు షుగర్ ఫ్యాక్టరీలు మూత... రైతులకు న్యాయం చేస్తాం
- అధికారులు కార్పెట్ కల్చర్ మానుకోవాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అనకాపల్లి జిల్లా దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాలువను పరిశీలించిన సీఎం

పాయకరావుపేట/దార్లపూడి, మహానాడు:
ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తైతే ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. సుజల స్రవంతి పనుల్లో టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప గత ప్రభుత్వంలో ఒక్క ముందడుగు పడలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఒక్క ఇంచు కూడా పని ముందుకు కదల్లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడైనా తట్ట మట్టి వేశారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో చంద్రబాబు నాయుడు పర్యటించారు.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం



దార్లపూడి వద్ద గురువారం పోలవరం ఎడమ కాలువను పరిశీలించారు. అంతకుముందు కాలువ పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన సీఎంకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగించారు.

### ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉంది

‘ఓట్లు వేసి గెలిపించిన వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల తర్వాత ఎక్కువ ఆదరించిన ప్రాంతం ఉత్తరాంధ్ర. కూటమి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడానికే ఇక్కడికి వచ్చా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి కూటమిగా వచ్చాయి. అరాచకాలు చేసిన వ్యక్తిని, తప్పులు చేసిన వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారు. రాజకీయాల్లో విర్రవీగితే సరిచేసే శక్తి ప్రజలకే ఉంది. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ఇప్పుడు ప్రజలు గెలిచారు..రాష్ట్రాన్ని నిలబెట్టడానికి మేము కష్టపడతాం.

ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశాం. పోలవరాన్ని 72 శాతం నేను పూర్తి చేశాను. ఒక దుర్మార్గుడు మిగతా.. 8లో



## ఎకనమిక్ హబ్‌గా
# భోగాపురం

- ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలకం
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం
- 2026 జూన్ నాటికి పూర్తి
- పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు
- భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులపై జీఎంఆర్ ప్రతినిధుల ప్రజెంటేషన్

భోగాపురం, మహానాడు:
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం. ఇదొక పెద్ద అసెర్ట్. భవిష్యత్ లో పెద్ద ఎత్తున అభివృద్ధి చెందబోయే నగరం. ఈ ఎయిర్‌పోర్టుతో విశాఖపట్నం, విజయనగరం కలిసిపోతుంది. ఇక్కడి నుంచి మిగతా.. 8లో



## ఎర్రచందనం వీరప్పన్ల
# సంగతి తేలుస్తాం

- నిలువు నామాలతో ప్రజలకు పంగ నామాలు
- సర్కార్‌కే అప్పులిచ్చే స్థాయికి ఎర్రచందనం స్మగ్లర్లు
- ఎర్రచందనం సహా శ్రీవారి ఆస్తుల దోపిడీపై నివేదిక
- నివేదిక ఆధారంగా దోచుకున్న వారిపై చర్యలు
- రాజకీయ ఒత్తిళ్లకు భయపడే ప్రసక్తే లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

తిరుపతి, మహానాడు:
తిరుమల తిరుపతిలో మొన్నటి వరకు నిలువు నామాలు పెట్టుకుని ప్రజలకు పంగనామాలు పెట్టారని కేంద్ర హోంశాఖ సహాయ మిగతా.. 2లో

# పార్వతీ... ఇదేమి పరిశోధన?

- వివాదాస్పదంగా లక్ష్మీపార్వతి “డిలిట్”!
- నన్నయ యూనివర్సిటీ డి-లిట్ ప్రదానం
- ఇలా కూడా పరిశోధన చేయొచ్చా?

రాజమండ్రి, మహానాడు:
ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీ పార్వతికి రాజమండ్రి నన్నయ యూనివర్సిటీ ఇటీవల డీలిట్ (DLitt)ను ప్రదానం చేసింది. యూనివర్సిటీలో ఆమె డిలిట్ అడ్మిషన్ (2020) ఏపీ ముఖ్యమంత్రి మిగతా.. 2లో







# పాలమూరులో ‘కారు’ కథ కంచికి

హైదరాబాద్ , మహానాడు:
తెలంగాణలో రాజకీయం ముదురు పాకాన పడుతోంది. బీఆర్ఎస్ శాసన సభ్యులు ఏడుగురు ఇప్పటికే కారు దిగి హస్తం గూటికి చేరారు. ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్ బాట పట్టారు. ఈ జంపింగ్‌ల పర్వం ఇంకా సాగుతుందని భావిస్తున్నారు. గత ఏడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 39 స్థానాలు సాధించింది. వీటిలో కంటోన్మెంట్ ఉప ఎన్నికలో ఓడిపోయింది. 38కి పరిమితం అయిన ఆ పార్టీ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు వెళ్లిపోయారు. దీంతో బలం 31కి పడిపోయింది.

జగిత్యాల, భద్రాలం, స్టేషన్ ఘనపూర్, ఖైరతాబాద్, గద్వాల, బాన్సువాడ, చేవెళ్ల ఎమ్మెల్యేలు

# ఆదాయం పెంచే పనిలో ఉండండి

- పన్ను ఎగవేత దారులపై దృష్టి పెట్టండి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్ , మహానాడు:
రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆదాయం తెచ్చి పెట్టే వనరులపై, పన్నుల వసూళ్లపైన అధికారులు నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునరవ్యవస్థీకరించుకోవాలని, ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు



చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో మిగతా.. 2లో


## ఏపీలో 9 మంది ఐపీఎస్‌లు బదిలీ


అమరావతి,మహానాడు:

- ఎస్‌పీఎఫ్ డీజీగా అంజనా సిన్హా
- అగ్నిమాపక శాఖ డీజీగా మాదిరెడ్డి ప్రతాప్
- లా అండ్ ఆర్డర్ డీజీగా సీహెచ్ శ్రీకాంత్
- విజయవాడ సీపీగా రాజశేఖర్‌బాబు
- లాజిస్టిక్స్ ఐజీగా పీహెచ్‌డీ రామకృష్ణ
- గ్రేహౌండ్స్ ఐజీగా గోపీనాథ్ జెట్టి
- కర్నూలు రేంజ్ డీఐజీగా కోయ ప్రవీణ్
- విశాల్ గున్ని, విజయరావు డీజీపీ ఆఫీసుకు అటాచ్



అదే వేగం.. అదే పరుగు.. అదేనడక.. నెలరోజుల నారా పాలన... 3లో


రైల్వే సమస్యలను పరిష్కరించండి 4లో


మంగళగిరిలో వైభవంగా ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర! 4లో


ప్రజలకు నాణ్యమైన సరుకులు 4లో


ప్రజాదర్బార్‌కు విశేష స్పందన 4లో


ప్రజలను దోచుకుంటున్న జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు 5లో


రాష్ట్ర ప్రగతి కోసం... మానవ వనరుల అభివృద్ధి కోసం పార్లమెంటులో చర్చించండి 7లో


ఉత్తరాంధ్రలో సీఎం చంద్రబాబు పర్యటన 7లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 12, జులై 2024



# ఆదాయం పెంచే పనిలో ఉండండి

(మొదటిపేజీ తరువాయి..)

పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు.

ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజన కంగా లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకా నెలా మంత్లీ టార్గెట్ ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తాను సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు. ప్రధానంగా రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. పెట్రోలు, డీజిల్ పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను సూచించారు.

ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందని చర్చ జరిగింది. డిస్టిలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు.

రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమలైందని, తిరిగి పన్ను వసూలు చేయడం ద్వారా వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా.. అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు

# పార్వతీ... ఇదేమి పరిశోధన?

(మొదటిపేజీ తరువాయి..)

సిఫార్సుతో వచ్చిందని లక్ష్మీ పార్వతి సాక్షి టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే యూనివర్సిటీలో డి-లిట్ అడ్మిషన్ ఓపెన్ కాదా? ఒకవేళ ఓపెన్ అయితే నోటిఫికేషన్ ఇచ్చారా? ఎంతమంది దరఖాస్తు చేశారు.

అందులో లక్ష్మీ పార్వతి మెరిట్‌లో ఎంపికయ్యారా? లేక సీఎం చెప్పారు కాబట్టి సీటు ఆమెకు ఇచ్చారా? ఒకవేళ నోటిఫికేషన్ లేకుండా ఓపెన్ అడ్మిషన్ ఇస్తే.. అలా తమకు కావలసిన వాళ్ళకు నేరుగా అడ్మిషన్ ఇచ్చే ప్రొవిజన్ యూనివర్సిటీకి ఉందా? కాగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా డి-లిట్ డిగ్రీ ఎత్తేసి చాలా కాలమైంది. మరి కొత్తగా ఏర్పాటైన నన్నయ యూనివర్సిటీలో డి-లిట్ ఎక్కడిది.? కొత్తగా పెట్టారా? పెడితే ఈ విషయమై అడ్మిషన్ ప్రకటన జారీ చేశారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..

ఇక డి-లిట్ పరిశోధన విషయానికొస్తే సాహిత్యంలో నన్నయ నుంచి సినారె వరకు తీసుకున్నారట. అలాగే రాజకీయ నాయకుల విషయానికొస్తే, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన నాటి నుంచి నేటి జగన్ మోహన్ రెడ్డి వరకు రాష్ట్రాన్నిపరిపాలించిన ముఖ్యనాయకులను తీసుకున్నారు. అయితే చిత్రమేమంటే




ఇందులో రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన ఫార్టీ ఇయర్స్ ఇన్ పాలిటిక్స్ నారా చంద్రబాబు నాయుడు మాత్రం ఇందులో లేరట. అంటే లక్ష్మీపార్వతి తీసుకున్న అంశం అసంపూర్ణం అదే కదా! సీనియర్ అయిన చంద్రబాబు లేకుండా గుడ్డిగా ఈ డి-లిట్ డిగ్రీని ఎలా ఆమోదించారన్న ప్రశ్న తలెత్తుతోంది.ఆరేళ్ళు సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి, అయిదేళ్ళు సిఎంగా ఉన్న జగన్మోహన్ రెడ్డి కంటే చంద్రబాబు తక్కువ వాడా?

నన్నయ విశ్వవిద్యాలయం పరిశోధన అంటే దానికో స్థాయి ఉంటుంది పరిశోధన అంశం కూడా సాహిత్య పరంగా ఉండాలి. కానీ కలగూరగంపలా సాహితీకారుల్ని, రాజకీయ నాయకుల్ని కలగలపడం ఎంంత వరకు సబబు? ఇలాంటి పరిశోధన ఇదే ప్రథమమని అంటున్నారు.ఈ థీసిస్ ముందు మాటలో తొలివాక్యంలోనే అడ్మిషన్, డిగ్రీ రావటానికి సహకరించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు లక్ష్మీపార్వతి. ఇదే అనేక అనుమానాలకు కారణమవుతోంది. దీని వల్ల అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా 'చంద్రబాబు' అంటే లక్ష్మీపార్వతికి ఇష్టం ఉండకపోవచ్చు. అది ఆమె వ్యక్తిగతం. కానీ విశ్వవిద్యాలయంలో డి-లిట్ లాంటి ఓ అత్యున్నతమైన డిగ్రీ కోసం పరిశోధించేటప్పుడు, పరిశోధనాంశంలో ప్రధానమైన వ్యక్తిని పూర్తిగా విస్మరిస్తే, ఆ థీసిస్ సంపూర్ణమెలా అవుతుంది. స్కూలు పిల్లాడు కూడా వేసే అతి సామానమైన ప్రశ్న ఇది. పైగా ఆమె అధికారిక పోస్టు (అకాడమీ చైర్మన్) పదవిలో ఉన్నారు. ఒక సీనియర్ సిఎంను పాస్ చేసి థీసిస్ సమర్పిస్తే డిగ్రీ ఎలా ఇచ్చారన్నది ఇప్పుడు తలెత్తుతున్న అతి ముఖ్యమైన ప్రశ్న?

లక్ష్మీపార్వతి డి-లిట్ డిగ్రీ వెనుక చట్టపరమైన, హేతుబద్ధమైన అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి..ఇదెలా సాధ్యమన్నది ఇప్పుడు విద్యావేత్తల బుర్రను తొలుస్తున్న ప్రశ్న. నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ ఎవరైనా దయచేసి ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. లేకుంటేయూనివర్సిటీ క్రెడిబులిటి దెబ్బతినే ప్రమాదముంది. లక్ష్మీపార్వతికి గైడ్ ఉన్నారా? ఉంటె ఆయన పేరేమిటి? ఒకవేళ లేకుంటే నేరుగా థీసిస్ సమర్పించవచ్చా? నెలన్నర క్రితం థీసిస్ సమర్పిస్తే ఆఘమేఘాల మీద క్లియరెన్స్ ఎలా వచ్చింది? ఈ ఒక్కకేసులో మాత్రమే ఇది జరిగిందా? లేక ఇతర కేసుల్లో కూడా ఇలానే జెట్ స్పీడుతో థీసిస్ లు వాల్యుయేషన్, వైవాలాంటి రెగ్యులర్ ప్రాసెస్ జరుగుతోందా? ఏ థీసిస్ అయినా దాని పరిశోధక అంశాన్నిబట్టి సమగ్రంగా ఉండాలి కదా! మరి లక్ష్మీపార్వతి తీసుకున్న అంశం విస్తృతమైంది. అందులో ముఖ్య మంత్రులందరూ రావాలి. వారు సమాజంపై చూపిన ప్రభావం ఉండాలి.

చంద్రబాబు దొడ్డిదారిన సీఎం అయ్యాడు కాబట్టి అతడ్ని నేను పరిగణనలోకి. తీసుకోలేదని లక్ష్మి పార్వతి సాక్షి ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ తర్వాత చంద్రబాబు ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు కదా..! అలాంటప్పుడు వెన్నుపోటు సాకు పనికిరాదు కదా? అలాగే చంద్రబాబు నాయుడు సమాజంపై ఎటువంటి ప్రభావం చూపలేదు కాబట్టి ఆయన గురించి నేను రాయలేదు.. ఆయన్ను విస్మరించానని లక్ష్మీపార్వతి చెబుతున్నారు.14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసినవారు సమాజంపై కించిత్ ప్రభావం కూడా చూపలేదా? మరీ విడ్డూరంగా ఉంది కదా! ఆమె చెప్పింది సరే.. యూనివర్సిటీ ఎగ్జామినర్లు ఏం చేస్తున్నట్టు? నిద్రపోతున్నారా? అసలు ఈ థీసిస్ ను ఎగ్జామిన్ చేశారా? చెస్తే ఈ చిన్న లాజిక్ ను ఎలా మిస్సయ్యారు. మరి దీనికి జవాబేం చెబుతారు?

ఇక యూనివర్సిటీ డిలిట్ పరిశోధనాంశంపై జరిగే సంపూర్ణ పరిశోధనకు మాత్రమే డి-లిట్ ఇవ్వాలి. మరి ఈ విషయంలో థీసిస్ అసంపూర్ణమని తెలుస్తోంది కదా? వ్యక్తుల రాగద్వేషాలు వారికే సొంతం కావాలి కానీ, ఇలా యూనివర్సిటీ పరిశోధనలో కూడా ప్రతిబింబించడం ఘోరమైన తప్పు. మరి దీనికి మూల్యం ఎవరు చెల్లిస్తారు. ఈ ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారు. యూనివర్సిటీలపై ఈ రకమైన రాజకీయ నీడలు అవాంఛితమే కాదు.. అనారోగ్యం కూడా. యూనివర్సిటీల్లో 'సెటిల్ మెంట్లు' సహజమైపోయాయి. ఈ విషయంలో రాజకీయ జోక్యం ఎక్కువగా కనిపిస్తోంది.. అధికారం ఉంటే ఏదైనా చేయొచ్చా! ఎలాగైనా వ్యవహరించవొచ్చా.! నియమ నిబంధనలకు తిలోదకాలిచ్చి.. ఏకపక్షంగా తమకు కావల్సినట్లు అడ్మిషన్ పొంది, కావలసినవారి వివరాలను మాత్రమే థీసిస్లో పొందుపరిచి, ఇష్టం లేని వారి ప్రస్తావన చేయకపోవటం గో హత్య కంటే నేరం..! పాపం..!

ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకొని, దీనిపై సమగ్రంగా విచారణ జరిపించి, నిజానిజాలను వెల్లడిస్తే బాగుంటుంది.. అంతవరకు ఆ డిగ్రీని రీకాల్ చేసి,పెండింగ్ లో పెట్టాలి..! సామాజిక,విద్యా సంబంధమైన కార్యకర్తలు ఎవరైనా దీన్ని కోర్టులో సవాలు చేస్తే, అసలు నిజాలు తెలుస్తాయి. లేకుంటే రీసెర్చ్ స్టాండర్డ్స్, యూనివర్సిటీ క్రెడిబిలిటీ పూర్తిగా దెబ్బతిన్నట్టే. పౌరసమాజం, విద్యావంతులు దీనిపై స్పందించాలని కోరుతున్నాను..

**- ఎ.రజాహుస్సేన్..**

# 19 మంది ఐఏఎస్‌లు, ఇద్దరు ఐపీఎస్‌లు బదిలీ

**అమరావతి, మహానాడు:** ఏపీలో 19 మంది ఐఏఎస్, ఇద్దరు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎవరెవరు బదిలీ అయ్యారంటే..

విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా హరీశ్ కుమార్ గుప్తా,
హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా కుమార్ విశ్వజిత్ నియమితులయ్యారు.
జి.అనంతరాము- అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
ఆర్.పి. సిసోడియా- స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ కార్యదర్శిగా పోస్టింగ్
జి.జయలక్ష్మి- సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్‌గా బాధ్యతలు
కాంతిలాల్ దండే- ఆర్ అండ్ బీ ముఖ్యకార్యదర్శిగా బదిలీ
సురేశ్ కుమార్- పెట్టుబడులు మౌలిక సదుపాయాల కార్యదర్శి
సురేశ్ కుమార్- గ్రామవార్డు సచివాలయం పూర్తి అదనపు బాధ్యతలు
జీఏడీ కార్యదర్శిగానూ సురేశ్‌కు అదనపు బాధ్యతలు
సౌరభ్ గౌర్- ఐటీశాఖ, ఆర్టీజీఎస్ కార్యదర్శిగా బాధ్యతలు
యువరాజ్- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి
హర్షవర్ధన్- మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బాధ్యతలు
పి.భాస్కర్- వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యదర్శి
పి.భాస్కర్- ఈడబ్ల్యూఎస్, జీఏడీ సర్వీసెస్ అదనపు బాధ్యతలు
కె.కన్నబాబు- సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి
గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌గానూ బాధ్యతలు
వినయ్‌చంద్- పర్యాటకశాఖ కార్యదర్శిగా బదిలీ
వివేక్ యాదవ్- యువజన సర్వీసులు, క్రీడలశాఖ కార్యదర్శి
సూర్యకుమారి- మహిళా, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ కార్యదర్శిగా బదిలీ
సి.శ్రీధర్- ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా బాధ్యతలు
జె.నివాస్- ఆర్థికశాఖ అదనపు కార్యదర్శిగా పోస్టింగ్
విజయరామరాజు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్
హిమాంశు శుక్లా- సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్
ఢిల్లీరావు- వ్యవసాయశాఖ డైరెక్టర్‌గా పోస్టింగ్
వ్యవసాయశాఖ నుంచి హరికిరణ్‌ను బదిలీ
గిరిజాశంకర్- ఆర్థికశాఖ నుంచి రిలీవ్ అయ్యారు..

# ఎర్రచందనం వీరప్పన్ల సంగతి తేలుస్తాం..

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అన్యమతస్తులకు పదవులిచ్చి హిందూ ధర్మంపై దాడి చేశారన్నారు. గత పాలనలో వీరప్పన్ వారసులు శేషాచల కొండల్లోని జాతీయ సంపదైన ఎర్రచందనం స్మగ్లింగ్‌తో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నివేదిక తెప్పించుకుంటామన్నారు. నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగే ప్రసక్తే లేదన్నారు.





తన పుట్టిన రోజును పురస్కరించుకుని బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం, వైకుంఠాధీశుడు శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల తిరుపతి దేవస్థానానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా తెలుగు ప్రజలంతా చల్లగా ఉండాలని, రెండు రాష్ట్రాలు బాగుండాలని, దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చల్లని చూపు చూడాలని, భారత్‌ను విశ్వగురు స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న నరేంద్రమోదీకి ఆశీస్సులు అందించాలని స్వామివారిని మొక్కుకున్నా. ప్రస్తుతం తిరుమలలో భక్తి యుత, ధార్మిక వాతావరణం నెలకొంది. కానీ మొన్నటి వరకు దేవుడిని నమ్మని వాళ్లు, ధర్మం గురించి ఆలోచించని వాళ్లు పేరుకు నామాలు పెట్టుకుని స్వామి వారి ఆస్తులకే పంగనామాలు పెట్టారు. రాజకీయ నిరుద్యోగు లకు పునరావాస కేంద్రంగా మొన్నటి వరకు మారింది. పదవుల కోసం టీటీడీని వాడుకున్నారు. ఆ నయవంచకుల పాలన పోయింది. నిత్యం వెంకటేశ్వర నామస్మరణ చేసే సేవకుల రాజ్యం వచ్చింది.

మేం ఏ మతానికి వ్యతిరేకం కాదు. కానీ హిందువుల ఆరాధ్యదైవమైన తిరుమలను అపవిత్రం చేయడానికి, సొంత ఆస్తులను పెంచుకోవడానికి శ్రీవారి ఆస్తులను కొల్లగొట్టారు. అందుకే రెండు కొండల వాడా గోవిందా..గోవిందా అనే పాలన పోయింది. అరాచక పాలన పీడ విరిగింది. ఏడుకొండల వాడా గోవిందా...గొవిందా.. అని సేవ చేసే రాజ్యం వచ్చింది.

నేను నిన్న ఇక్కడికి వచ్చిన. నా దగ్గరకు ప్రజలు వచ్చి గత పాలకులు చేసిన అక్రమాలు, నిర్వాకాలు చెబుతున్నారు. లంగ దందాలు, లఫంగ దందాలు చేశారని, శ్రీవారి ఆస్తులను కొల్లగొట్టారు. శ్రీవారి సంపద, జాతీయ సంపదైన ఎర్ర చందనం స్మగ్లింగ్ పేరుతో రూ.వేల కోట్లు దోచుకుంటూ రాజకీయాలను శాసించే స్థాయికి వచ్చారు. రాజకీయ నేతలను వాళ్ల గుప్పిట్లో పెట్టుకున్నారు. పార్టీలు నడవాలన్నా... ఎన్నికల్లో గెలవాలన్నా తమ చలువ ఉండాలనే స్థాయికి దిగజారారు. చివరకు ప్రభుత్వానికి అప్పులిచ్చే స్థాయికి వచ్చారు.

ఈ విషయాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. దీనిపై ఇప్పటికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్తాం. జాతీయ సంపద దోచుకున్న అంశంపై నివేదిక తెప్పించుకుంటాం. రాజకీయ ఒత్తిళ్లకు భయపడబోం. శ్రీవారి సంపదను కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పాలమూరులో 'కారు' కథ కంచికి

(మొదటిపేజీ తరువాయి..)

కారుకు టాటా చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ ఇదే ప్రయత్నంలో ఉన్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే.. కాంగ్రెస్ బలం 80కి చేరుకో నుంది. సీఎం సొంత జిల్లాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌లో 14 అసెంబ్లీ సీట్లున్నాయి. వీటిలో 12 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. గద్వాల, అలంపూర్ లలో మాత్రమే ఓటమి పాలైంది.

అయితే, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి గత వారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మిగిలింది అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాత్రమే. అయితే, అలంపూర్ నుంచి ఎవరు గెలిచినా అందులో ప్రధాన పాత్ర మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనవడు అయిన, చల్లా వెంకట్రామిరెడ్డిదే. 2004లో ఈ స్థానం జనరల్ గా ఉన్నప్పుడు చల్లా స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. 2009లో రిజర్వుడ్ అయినా చల్లాదే పట్టు. అయితే, రెండేళ్ల కిందట ఈయన కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఆపై ఎమ్మెల్సీ కూడా అయ్యారు. గత ఎన్నికల్లో విజయుడి విజయంలో చల్లా పాత్ర ఉంది. కాగా, మూడు రోజుల కిందట వెంకట్రామిరెడ్డి సీఎం రేవంత్ ను కలిశారు. ఆయన పార్టీ మారడం ఖాయం అంటున్నారు. అది కూడా విజయుడితో కలిసే అని చెబుతున్నారు.

14కు 14.. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో సీట్లున్న జిల్లా ఉమ్మడి పాలమూరు. ఇక్కడ 14 నియోజకవర్గాల్లో 12 కాంగ్రెస్ నెగ్గింది. గద్వాల, అలంపూర్ శాసన సభ్యులు కూడా చేరితే జిల్లా మొత్తం హస్తగతం అవుతుంది. గత ఏడాది చివరలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఏ జిల్లాలోనూ స్వీప్ చేయలేదు. అత్యధిక స్థానాలు సాధించిన ఖమ్మంలో (కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని, భద్రాచలంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం నెగ్గారు). నల్లగొండలో జగదీశ్ రెడ్డి సూర్యాపేట నుంచి గెలిచారు. అయితే, ఇప్పుడు పాలమూరు మాత్రం స్వీప్ అయి కాంగ్రెస్ ఖాతాలో చేరనుంది.

## వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీం
# పొడిగింపునకు ప్రభుత్వం ఆమోదం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ప్రతిపాదనలు పంపించిన సమాచార శాఖ
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పంపిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఆమోద ముద్ర
- జర్నలిస్ట్ హెల్త్ స్కీం ద్వారా 11,200 మంది జర్నలిస్టులకూ, 34 వేల మంది కుటుంబ సభ్యులకూ లబ్ధి
- వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది
- మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,మహానాడు:** ఇటీవల ఏపీ ఎంపీ ఏ చేసిన విజ్ఞప్తి మేరకు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ను పొడిగించడం పట్ల ఏపీ ఎంపీ ఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా ఏపీ ఎంపీ ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్తగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం నెలరోజుల్లోపే చర్యలు తీసుకోవడం హర్షనీయమని, అభినందనీయమని అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 12, జులై 2024

# ఓట్లతో గట్టెక్కి ప్రజల నెత్తిమీద రేవంత్ సవారీ

- రుణమాఫీపై మాటతప్పి.. వాయిదాలతో తాత్సారం
- పరిష్కారానికి నోచుకోని ప్రజా ఫిర్యాదులు
- సీఎం పీఠం కాపాడుకునేందుకు ఆపసోపాలు
- ప్రణాళిక ప్రకారమే కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- కార్పొరేషన్ల పేరుతో ఆర్థిక దోపిడీ
- రాజకీయ నియామకాలపై ఫిర్యాదుకు త్వరలో గవర్నర్ వద్దకు
- తెలంగాణ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్ :

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించడం కంటే సీఎం కుర్చీని కాపాడుకోవడంపైనే ధ్యాస పెట్టారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి. ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు.

అధిష్టానం వద్ద తమ పట్టు నిలుపుకోవడం కోసమే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రణాళిక ప్రకారమే కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ పంం స్తున్నారని ఆరోపణలు గుప్పించారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అని చెప్పుకుని గత లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం చవి చూసిందని తెలిపారు.

మూడో ఫ్రంట్ అని చెప్పిన కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిజెపి-కాంగ్రెస్ మధ్యే పోటీ నెలకొందని, తృతీయ పక్షానికి ఏమాత్రం అవకాశం లేదని ఫలితాల ద్వారా స్పష్టమైందని గుర్తుచేశారు. అలాగే తెలంగాణలో కూడా మూడవ పార్టీకి అవకాశం లేదనే విషయాన్ని పార్లమెంటు ఎన్నికల ద్వారా ప్రజలు చాటిచెప్పారని తెలిపారు.

మూడో ఫ్రంట్ పేరుతో టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా పేరు మార్చుకున్న తర్వాతే కేసీఆర్ కు ఓటమి ప్రారంభమైందని ఎద్దేవా చేశారు. ఉద్యమ పార్టీగా అడుగుపెట్టిన టీఆర్ఎస్, రాజకీయంగా తొలిసారిగా గట్టెక్కి, రెండోసారి ఉనికి నిలుపుకుని, ఆ తర్వాత మూడో ఫ్రంట్ అంటూ బొక్కబోర్లా పడిందన్నారు.

రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేద న్నారు. అందుకే, కేసీఆర్ తన నాయకత్వాన్ని పరిరక్షించు కునేందుకు బీఆర్ఎస్ శాసనసభ్యులను కాంగ్రెస్ లోకి సాగనంపుతూ, వారిని రక్షణ కవచంలా నిలుపుకుంటున్నారని ఆరోపించారు.

## రుణమాఫీపై వాయిదాల పర్వం

ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఒట్ల మీద ఒట్లు పెట్టి గట్టెక్కిన తర్వాత ప్రజల నెత్తిమీద కూర్చొని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఫైరయ్యారు. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ఎండగట్టారు.

కాలయాపనకు సాకులు చెప్తున్నారే కానీ రైతుల రుణాలు మాత్రం మాఫీ చేయడం లేదంటూ విరుచుకుపడ్డారు. ప్రజా తీర్పుతో అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో, కమిటీల పేరుతో తాత్సారం చేయడం ఏంటని మండిపడ్డారు. ఇది ప్రజాతీర్పును అవమానపర్చడ మేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మితిమీరిన అప్పులు.. గతితప్పిన ఆర్థిక వ్యవస్థ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ఆర్ బీఎం పరిమితికి మించి మితిమీరిన అప్పులు చేస్తుండటంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గతితప్పిందన్నారు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్. రాష్ట్రంలో కార్పొ రేషన్లన్ని అప్పులకుప్పగా మారి ఆర్థికంగా దిగజారిపోతుంటే..



కేవలం రాజకీయ పునరావాసం కోసం రేవంత్ ప్రభుత్వం కార్పొరేషన్ల చైర్మన్లను నియమించిందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు.

కేవలం రాజకీయ నాయకులను ప్రభుత్వ సలహాదారుల పేరిట నియామకాలు జరిపి కేబినెట్ హోదా కల్పించడం ప్రభుత్వం ఖాజానాను దుబారా చేయడమేనన్నారు. రాష్ట్ర ఖజానాను దుర్వినియోగం చేయడం కోసమే కార్పొరేషన్ల చైర్మన్లను నియమించారని ఆయన ఆరోపించారు.

పైరవీల్లో, కప్పం వసూళ్లలో, ఫిరాయింపులు జరపడంలో ఈ రాజకీయ సలహాదారులదే పాత్ర అంటూ ఆరోపణలు గుప్పించారు. రాజకీయ సలహాదారుల నియామకం త్వరలో గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ స్పష్టం చేశారు.

## గుట్టలుగా పేరుకుపోయిన ప్రజా దరఖాస్తులు

మరోవైపు ప్రజాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. గుట్టలుగుట్టలుగా పేరుకుపోయిన దరఖాస్తులు, ఫిర్యాదులను పట్టించుకునే నాథుడేలేడని మండిపడ్డారు. పాలనలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ సర్కారు అతి తక్కువ కాలంలోనే ప్రజాదరణ కోల్పోయిందన్నారు.

## బిజెపి రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం

రేపు (జూలై 12, 2024) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లో జరగనుందని ఎన్వీఎస్ఎస్ తెలిపారు. ఈ సమావేశాలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రధాన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని వెల్లడించారు.

ఈ సమావేశాల్లో రాజకీయ తీర్మానాలతో పాటు ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై సమీక్షించడం, పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించి సూచనలు స్వీకరించడం, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, రానున్న పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చ జరుగుతందని ఎన్వీఎస్ఎస్ తెలిపారు.



# నల్లచెరువులో సమస్యల తిష్ట

- గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు:

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 19వ డివిజన్ లో ప్రజా సమస్యలు తిష్ట వేసాయని, కనీస మౌలిక సదుపాయాలు రోడ్లు, మంచినీరు, డ్రైనేజి సమస్యలను కూడా గత పాలకులు విస్మరించారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం 19వ డివిజన్ నల్లచెరువులో 2వ రోజు నల్లచెరువు "0" లైన్ నుంచి గళ్ళా మాధవి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్లో తీవ్ర నీటి సమస్య ఉందని, కొన్నిచోట్ల తాగునీటి అవసరాల కోసం చేతి పంపుల మీద ఆధార పడేవారమని, ఇప్పుడు అవి మరుగున పడ్డాయని కనీసం మరమ్మతులకు కూడా నోచుకోలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు.

ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారులను వివరణ అడుగగా నిధుల కొరత వలన మరమ్మతులు చేయించలేక పోయామని తెలుపగా, చిన్నపనులకు నిధులను సాకుగా చూడటం ఏమిటని, వెంటనే మరమ్మతులు చేయమని, మున్సిపల్ నీరు కొరత లేకుండా చూడాలని గళ్ళా మాధవి ఆదేశించారు. నల్లచెరువు "0" లైన్ "8" అడ్డరోడ్డు నుంచి 25వ లైన్ వరకు రోడ్లు గోతుల మయంగా మారిందని, అలాగే కాలువల్లో పూడిక కూడా తీయడం లేదని, 6వ లైన్‌లో వీధి దీపాల సమస్య ఉన్నదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

గంజాయి కోరల్లో యువత చిక్కుకున్న యువత స్థానిక ప్రజల పై దాడులకు పాల్పడుతున్నారని ఈ విషయం పై తనకు అధిక ఫిర్యాదులు వస్తున్నాయని "నల్లచెరువు, ఆర్ అగ్రహారం, సంపత్ నగర్, వడ్డె గూడెంలో గంజాయి బ్యాచ్‌కు అడ్డాలుగా మారాయని, వర్కర్స్ కాలనీలోని నిర్మాణంలో ఉన్న భవనాన్ని గంజాయి బ్యాచ్ లు అడ్డాగా మార్చుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నారన్నారు. గంజాయికి అడ్డాగా మారిన ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. పోలీసులు మఫ్టీలో తిరుగుతూ, పెట్రోలింగ్‌ను పెంచాలని పోలీసులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

# అదే వేగం.. అదే పరుగు.. అదేనడక..

# నెలరోజుల నారా పాలన...

- ఒక నెల.. వంద అడుగులు!
- నెలరోజుల పాలన పూర్తిచేసుకున్న చంద్రబాబు ప్రభుత్వం
- మొదటి నెలలోనే కీలక నిర్ణయాలు, సంక్షేమ ఫలాలు, అభివృద్ధికి అడుగులు
- అనుభవం ముద్ర కనిపించింది.. ప్రభుత్వ వ్యవస్థల్లో మార్పు మొదలైంది. ప్రజల జీవితాల్లో వెలుగు.. ప్రభుత్వంపై నమ్మకం..

అమరావతి, మహానాడు:

రాష్ట్రంలో అశాంతి లేదు.....అధికార అహంకారానికి చోటు లేదు....

ఆకృత్యాలకు స్థానం లేదు...హంగామా, హడావుడి లేనే లేవు.

సింపుల్ గవర్నమెంట్....ఎఫెక్టివ్ గవర్నెన్స్ - CBN 4.0లో మరింత దూకుడు అధికారం అంటే పదవి కాదు... బాధ్యత అని చాటిని నిజమైన ప్రజా ప్రభుత్వం

నెలరోజుల పాలనలో ఎపిలో చంద్రోదయం

అయిదేళ్లలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు 4వ సారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు శ్రమిస్తున్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి దారిలో పెట్టేందుకు ఒక్క క్షణం కూడా విశ్రమించకుండా పనిచేస్తున్నారు.

నెలరోజుల పాలనలో తనదైన మార్క్ చూపిస్తూ నిర్వీర్యమైన వ్యవస్థలను సరిచేస్తున్నారు. ప్రభుత్వమే లేదు అనే పరిస్థితిని మార్చి....ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తున్నారు.

నెలరోజుల పాలన పూర్తిచేసుకున్న చంద్రబాబు ప్రభుత్వం.. మొదటి నెలలోనే కీలక నిర్ణయాలు, సంక్షేమ ఫలాలు, అభివృద్ధికి అడుగులు వేసింది.

చంద్రబాబు అనుభవం ముద్ర కనిపించింది...ప్రభుత్వ వ్యవస్థల్లో మార్పు మొదలైంది.ప్రజల జీవితాల్లో

వెలుగు....ప్రభుత్వంపై నమ్మకం కనిపిస్తోంది. వ్యవస్థలను గాడిన పెడతున్నారు.... ప్రక్షాళణా మొదలు పెట్టారు. రాష్ట్రంలో అశాంతి లేదు....అధికార అహంకారానికి చోటు లేదు... ఆకృత్యాలకు స్థానం లేదు...హంగామా, హడావుడి లేనే లేవు. సింపుల్ గవర్నమెంట్....ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనేది కనిపిస్తోంది.

పరదాలు, బారికేట్లు, చెట్లు కొట్టేయడాలు లేనే లేవు. CBN 4.0లో మరింత దూకుడుగా చంద్రబాబు నాయుడు. అధికారం అంటే పదవి కాదు... బాధ్యత అని చాటిని నిజమైన ప్రజా ప్రభుత్వం లా నెలరోజుల పాలన.

బాధ్యతలు చేపట్టిన తొలిరోజే అయిదు కీలకఫైళ్లపై సంతకాలు.

మెగా డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రూ.3 వేల నుండి పెన్షన్ ను ఒకేసారి రూ.4 వేలకు పెంపు, గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన పై తొలి సంతకం చేస్తూ విప్లవాత్మకమైన నిర్ణయాలు. అనంతరం కేబినెట్ లోనూ ఆ ఐదు అంశాలకు ఆమోదం.

బాధ్యతలు చేపట్టిన తొలి నెలలోనే రూ.4408 కోట్లు పింఛన్ల పంపిణీతో సంక్షేమ పండుగకు శ్రీకారం.

ఆగస్టులో 183 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు వేగంగా పనులు చేపడుతున్న ప్రభుత్వం.

రైతుల పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి రాజ ముద్రతో పాసు పుస్తకాలు అందజేతకు సన్నాహాలు.

4వసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలి వారంలోనే పోలవరంలో క్షేత్రస్థాయి పర్యటన.

రెండో పర్యటనను అమరావతి రాజధానిలో చేపట్టిన చంద్రబాబు. విధ్వంసాన్ని ప్రజలకు వివరించిన చంద్రబాబు.

అట్టహాసంగా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ ఖజానాను ఖర్చు చేయడానికి ఇష్టపడని సీఎం. ప్రభుత్వ కార్యక్రమాలకు ఖర్చును తగ్గించే ప్రయత్నం. రచ్చబండ మీద కూర్చుని పింఛన్ల పంపిణీలో పాల్గొన్న సిఎం.

మచిలీపట్నంలో దివ్యాంగురాలైన సీమా పర్విన్ కు నిబంధనల పేరుతో పెన్షన్ తీసేసిన గత ప్రభుత్వం. నాడు దీనిపై ట్విట్టర్ లో సెల్ఫీ ఛాలెంజ్ చేసిన చంద్రబాబు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక సమస్యను గుర్తుంచుకుని జిల్లాలోనే మొదటి పెన్షన్ ను దివ్యాంగురాలై సీమా ఫర్విన్ కు అందేలా అధికారులకు ఆదేశాలు.

కాకినాడకు చెందిన ఆరుద్రకు సాయం అందించిన సీఎం. దివ్యాంగురాలైన ఆరుద్ర కూతురికి రూ.5 లక్షల సాయం అందించడంతో పాటు నెలకు రూ.15 వేల పెన్షన్ మంజూరు.

ఎక్కడికైనా తన కాన్వాయ్ వెళ్తున్న సమయంలో గంటల పాటు ట్రాఫిక్ నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని అధికారులకు సూచనలు.

హడావుడి లేని సింపుల్ గవర్నమెంట్ ఉండాలి....పాలన ఎఫెక్టివ్ గా ఉండాలి అనే నినాదం.

గాడి తప్పిన శాంతిభద్రతలపైనా సీరియస్ గా దృష్టి పెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు.

బాపట్ల జిల్లా, చీరాల మండలం, ఈపూరుపాలెంలో మహిళ అత్యాచారం, హత్య జరిగిన వెంటనే స్పందించిన సిఎం.నిందితులను 48 గంటల్లోనే పట్టుకోవాలని హోంమంత్రి, డీజీపీకి ఆదేశాలు ఇచ్చిన సీఎం.

48 గంటల్లోనే నిందితులను అరెస్టు చేసిన పోలీసులు. అనకాపల్లిలో బాలికను చంపిన దుర్మార్గుడు అరెస్టు భయంతో ఆత్మహత్య. పోలీసింగ్ లో కనిపిస్తున్న మార్పు.

అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ప్రమాదంలో సిఎంవో చొరవతో రూ.50 లక్షల పరిహారం.

## ఢిల్లీ పర్యటన సక్సెస్

రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల వివరణ.

రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, కేంద్రం నుండి అందాల్సిన సాయంపై కేంద్రంతో మాట్లాడిన సీఎం.

గత సిఎం ఢిల్లీ పర్యటన సొంత పనుల కోసం...నేటి సిఎం ఢిల్లీ పర్యటన రాష్ట్ర ప్రయోజనాలకోసం.



మరోవైపు వైసీపీ విధ్వంసంపై శ్వేత పత్రాల విడదల. గత ప్రభుత్వంలో విధ్వంసమైన 7 ముఖ్య శాఖలపై శ్వేతపత్రాలు విడుదల. ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల.

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగులో సమస్యల పరిష్కారంపైనా తొలి అడుగు వేసిన చంద్రబాబు.

రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యల పరిష్కరించుకునేందుకు చర్చించేందుకు సీఎం రేవంత్‌కు ఆహ్వానం. చంద్రబాబు ఆహ్వానంపై స్పందించి ప్రజాభవన్ లో ఇరు ముఖ్యమంత్రులు సమావేశం.

## అన్నట్లుగానే ఉచిత ఇసుక:

ఉచిత ఇసుక విధానాన్ని పునరుద్ధరించిన సీఎం. గత ప్రభుత్వం ఇష్టారీతిన ఇసుక ధరలు పెంచడంతో కుదేలైన నిర్మాణ రంగం. ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణ కార్మికులు, నిర్మాణ రంగానికి ఊతమిచ్చిన చంద్రబాబు. కేవలం లోడింగ్ ఛార్జిలు మాత్రమే వసూలు చేసి ఇసుక పంపిణీ చేస్తున్న ప్రభుత్వం.

## పెట్టుబడులపై ముందడుగు:

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా అడుగులు. ఇప్పటికే సీఎం చంద్రబాబుతో పలువురు పారిశ్రామిక వేత్తలు భేటీ.

బీపీసీఎల్ ఏర్పాటుపై సీఎంతో సంస్థ ప్రతినిధులు భేటీ. రూ.60 వేల కోట్లతో పెట్రోల్ రిఫైనరీ ఏర్పాటుకు ప్రతిపాద నలు. విన్ ఫాస్ట్ అనే ఆటోమొబైల్ సంస్థతోను చర్చలు. పెట్టుబడుల కోసం ప్రయత్నాలు.

పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కలిగించేలా చర్యలు. ఇప్పటికే మొదలైన స్పందన.

ఉత్తరాంధ్రకు ఊతమిచ్చే భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మా ణంపై ప్రత్యేకదృష్టి, 2026కు ఎయిర్ పోర్టు పూర్తి చేయడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం చేసేలా ప్రణాళికలు.

వైద్యం, తాగునీరు, రోడ్లు, ఆర్థిక, ఎక్సైజ్, పలు అంశాలపై మంత్రులు, అధికారులతో నిరంతరం సమీక్షలు. మంత్రులను ఉరుకులు పెట్టిస్తున్న సిఎం.

## పార్టీ క్యాడర్‌కు భరోసా:

పార్టీ కోసం పోరాటం చేసిన క్యాడర్ కు భరోసా. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి చంద్రబాబు.

పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు నిచ్చేందుకు విస్తృత కసరత్తు. నామినేటెడ్ పదవులపైనా కసరత్తు మొదలు పెట్టిన సిఎం చంద్రబాబు.

సామాజిక న్యాయానికి పెద్దపీట. బిసిలకు పార్టీలో గౌరవం. రాష్ట్ర అధ్యక్షుడిగా, స్పీకర్ గా బిసి నేతలు. మొదటి మూడు నెలల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలనే ఆలో చనలో పార్టీ అధిష్టానం. పార్టీ కేంద్ర కార్యాలయం, గన్నవరం పార్టీ ఆఫీస్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేస్తున్న పోలీసులు.

అక్రమంగా కడుతున్న వైసీపీ కార్యాలయం కూల్చివేత. ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన కూటమి ప్రభుత్వం.

జగన్‌తో అంటకాగిన అధికారులను దూరంగా పెడుతున్న సిఎం. మద్యం, ఇసుక, మైనింగ్ వ్యవహారాల్లో చర్యలకు శ్రీకారం. దర్యాప్తు మొదలు. గతానికి భిన్నంగా వేగవంతమైన నిర్ణయాలతో దూసుకెళ్తున్న సీఎం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 12, జులై 2024





## రైల్వే సమస్యలను పరిష్కరించండి

- సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్‌ని కలిసి పలు సమస్యలను వివరించిన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

**హైదరాబాదు,మహానాడు:**

రైల్వే సమస్యలు పరిష్కారం కోరుతూ ఈరోజు హైదరాబాదులోని రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌ను టిడిపి పార్లమెంటరీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విన్నవించారు. పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని జిఎంకు ఎంపీ అందజేశారు.

పల్నాడు ప్రజలకు మేలు కలిగేలా.. ప్రస్తుతం సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు ఉన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కు పిడుగురాళ్ల స్టేషన్లో స్టాపేజ్ ఇవ్వాలని కోరారు. అలాగే విజయవాడ నుండి బెంగుళూరు వరకు.. నరసరావుపేట, వినుకొండలో స్టాప్‌లతో కొత్త వందేభారత్ రైలుని ప్రారంభించాలని కోరారు. పెదకూరపాడు స్టేషన్‌లో పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపేజ్‌ని ఇవ్వాలని, సత్తెనపల్లి స్టేషన్‌లో ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ కు స్టాపేజీ ఇవ్వాలని, విశాఖపట్నం నుండి గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలును పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేసారు. పేరుచెర్ల నుండి గన్నవరం లేదా పెదవుటపల్లికి కొత్త ఎమ్ఎమ్ టిఎస్ రైలు సేవలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ విజయవంతంగా 25 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకుందని, ప్రస్తుతం ఉన్న బోగీలను వందే భారత్ రైళ్ల ప్రమాణాలతో కొత్త బోగీలకు మార్చాలని కోరారు. కొత్త జిల్లా పల్నాడులో ఆర్ ఓబీలు, ఆర్యుబిలు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, కొత్తవి మంజూరు చేయాలని కోరారు.



పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, వినుకొండ, మాచర్ల, నడికుడి రైల్వే స్టేషన్లను ప్రతిష్టాత్మకమైన అమృత్ భారత్ స్టేషన్ పథకం ఆధునికీకరణ చేపట్టాలని కోరారు. రైల్వే లైన్ పనులని పూర్తి చెయాలనీ కోరారు.

## మంగళగిరిలో వైభవంగా ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర!

- రథాన్ని లాగి యాత్రను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,మహానాడు:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మంగళగిరిలో ఇస్కాన్ ఆధ్వర్యాన శ్రీ జగన్నాథుని రథయాత్ర వైభవంగా సాగింది. మంగళగిరి బస్టాండు వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.



శ్రీ జగన్నాథుడు, బలరాముడు, సుభద్రల విగ్రహాలకు తొలుత హారతి ఇచ్చిన లోకేష్ అనంతరం రథాన్నిలాగి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ , హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. భక్తులు దారి పొడవునా శ్రీ జగన్నాథుని రథం ముందు పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు ఒడిశాలోని పిప్లి నుంచి తెప్పించిన రంగుల పందిరి ప్రధాన ఆకర్షణగా నిలచింది.

కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథ యాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది. ఇందులో భాగంగా గురువారం మంగళగిరిలో నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు. ఇప్పుడు అందరి దృష్టి మంగళగిరి వైపే ఉంది ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు.

## ప్రజలకు నాణ్యమైన సరుకులు

- పౌర సరఫరాల వ్యవస్థను పునర్నిర్మిస్తాం
- బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్ ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, మహానాడు:**

పేద ప్రజలకు నాణ్యమైన వస్తువులు సరసమైన ధరలకు అందించేలా రాష్ట్ర పౌర సరఫరాల వ్యవస్థను పునర్నిర్మిస్తామని రాష్ట్ర గనులు, జియాలజీ & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ప్రారంభించారు.




రేషన్ షాపులోని సరుకుల నాణ్యత, తూకం పరిశీలించారు. పలువురు కార్డుదారులకు స్వయంగా సరుకులు అందించారు.



ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్ళీ బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్క లబ్ధి దారుడు రేషన్ సరుకులు వినియోగించుకోవాలని సూచించారు. రేషన్ మాఫియా లేకుండా చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో ఏర్పాటైన రేషన్ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. టీడీపీ ప్రభుత్వం బియ్యం, కందిపప్పు సహా 8 రకాల సరుకులు అందించింది. వైసీపీ పాలనలో బియ్యం తప్ప మరో సరుకు అందించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో నేడు ప్రజా పాలన ప్రారంభమైంది. ఇక నుంచి ప్రతి ఒక్కరికీ మేలు జరగబోతోంది. పేదలకు అన్ని రకాల సరుకులు అందించేలా ప్రణాలికలు రూపొందిస్తాం.

రేషన్ పంపిణీలో ఎక్కడైనా అక్రమాలు చోటు చేసుకున్నా, తప్పులు జరిగినా తన దృష్టికి తీసుకు రావాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.





## పల్నాడు కలెక్టర్, ఎస్పీని కలిసిన కొమ్మాలపాటి

**నరసరావుపేట, మహానాడు:**

పల్నాడు జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును కోరారు. నరసరావుపేటలోని జిల్లా పరిపాలన కార్యాలయంలో కలెక్టర్ అరుణ్ బాబును కొమ్మాలపాటి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. పల్నాడులో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు అసాంఘిక శక్తులను ఉక్కుపాదంతో అణిచి వేయాలని ఎస్పీని కోరారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ఎస్పీతో చర్చించారు.

## 2036 ఒలింపిక్స్‌కు సిద్ధపడండి

- ఒలింపిక్స్ నిర్వహణకు బిడ్ చేయబోతున్నాం
- 52వ హైదరాబాద్ రీజన్ ఆర్చరీ స్పోర్ట్స్ మీట్
- ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ, మహానాడు:**

విద్యార్థులందరూ క్రీడల్లో రాణించాలి.. భవిష్యత్తులో ఎడ్యుకేషన్ తో పాటు, స్పోర్ట్స్ కి మంచి భవిష్యత్తు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సాయంతో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు బిడ్ చేయబోతున్నాం. ఆ సమాయానికి ఒలింపిక్ లో ఆడేందుకు ఎక్కువ మంది ప్రావీణ్యం సాధించి సిద్ధంగా ఉండాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

సత్యనారాయణ పురంలోని కేంద్రీయ విద్యాలయంలో గురువారం జరిగిన 52వ హైదరాబాద్ రీజన్ ఆర్చరీ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపి కేశినేని శివనాథ్‌కు స్కౌట్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ తో విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం డి.ఆర్. ఎమ్., వి.ఎమ్.సి చైర్మన్ నరేంద్ర ఎ పాటిల్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆ తర్వాత కేంద్రీయ విద్యాలయ రీజన్ స్పోర్ట్స్ ఫ్లాగ్ ఆవిష్కరించి... బెలూన్లు గాల్లోకి వదిలిపెట్టడంతోపాటు.. శాంతి కపోతాలను గాలిల్లోకి ఎగరవేశారు. 52వ హైదరాబాద్ రీజన్ ఆర్చరీ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనే క్రీడాకారులు ప్రతిజ్ఞ చేయగా, ఎంపి కేశినేని శివనాథ్ అధికారికంగా ఈ క్రీడలు ప్రారంభమైనట్లు ప్రకటించారు. మైదానంలో ఆర్చరీ చేతపట్టి లక్ష్యాన్ని చేధించారు.





ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... మొదటిసారిగా కేంద్రీయ విద్యాలయానికి రావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒలింపిక్ గేమ్స్ జరిగే సమయానికి ఇన్‌ఫ్రాస్టక్చర్ తో పాటు క్రీడాకారులు కూడా ఎక్కువ మంది సిద్ధంగా ఉండాలన్నారు. అందుకోసం ఇప్పటి నుంచే నచ్చిన క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేషనల్ గేమ్ ఈవెంట్స్ జరిపించి క్రీడలను ప్రోత్సహించాలనుకుంటు న్నారని తెలియజేశారు. అలాగే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ద్వారా మంగళగిరి స్టేడియం, విజయవాడ స్టేడియంలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించే విధంగా సదుపాయాలు కల్పించాలని కోరామన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో క్రీడకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఎమ్., కెవి స్కూల్ విద్యాలయ కమిటీ చైర్మన్ నరేంద్ర ఎ పాటిల్, ప్రిన్సిపాల్ ఆదిశేషు శర్మ, వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.వి.రావు, రీజనల్ టోర్నమెంట్ కన్వీనర్ డాక్టర్ ఏడుకొండలు పాల్గొన్నారు.





## పల్నాడు జిల్లా పిడుగురాళ్ళలో డయేరియాపై ప్రభుత్వం అలర్ట్..

- స్వయంగా రంగంలోకి దిగి క్షేత్ర స్థాయి పర్యటన చేసిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ..
- డయేరియాకు గల కారణాలపై దృష్టి పెట్టామన్న మంత్రి

**పల్నాడు,మహానాడు:**

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో డయేరియాపై అధికారులతో సమీక్ష తర్వాత మీడియాతో మాట్లాడిన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ. పిడుగురాళ్ల లోని లెనిన్ నగర్,మారుతి నగర్‌లో ఇప్పటి వరకూ 60 డయేరియా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 39 మంది వివిధ హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం నిలకడగా ఉంది. కృష్ణా నది నుంచి మంచి నీరు అందించేందుకు 16 కి.మీ పైప్ లైన్ ఉంది. దీంతో పాటు పట్టణంలో 7 పవర్ బోర్స్,36 హాండ్ బోర్స్ ఉన్నాయి. ఒక పవర్ బోర్ లో నైట్రేట్ ఉన్నట్లు పరీక్షల్లో గుర్తించారు. కృష్ణా వాటర్ పైప్ లైన్ లీకేజి ఉండటంతో ఐదు రోజులు పాటు నీటి సరఫరా నిలిపి వేశారు.

ఈ ఐదు రోజుల్లో బోరు నీటిని వాడారు. కృష్ణా పైప్ లైన్ ద్వారా ప్రస్తుతం తాగు నీరు ఇస్తున్నప్పటికీ ఇంకా కేసులు వస్తున్నాయి. నీటిని పరీక్ష కోసం విజయవాడ ల్యాబ్‌కు ఈరోజు శాంపిల్స్ పంపిస్తున్నం. రేపు ఉదయానికి కొన్ని రిపోర్ట్‌లు వస్తాయి...మరికొన్ని రిపోర్ట్‌లు 48 గంటల్లో వస్తాయి. లెనిన్ నగర్,మారుతి నగర్ ప్రజలు నీళ్ళు కాచి తాగాలి.. పట్టణంలో ఉన్న R0 ప్లాంట్స్ అన్నీ కూడా టెస్ట్ చేయాల్సి ఉంది. రాబోయే 5,6 రోజుల్లో నీరు ఎక్కడ కలుషితం అయిందనేది క్లారిటీ వస్తుంది. కారణం తెలిసే వరకూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

లెనిన్ నగర్,మారుతి నగర్‌లో డ్రెయిన్‌లలో నీరు పోవడం లేదు. మొత్తం సిల్ట్,కంపలు తొలగించాలని అధికారులకు ఆదేశాలిచ్చాను. డయేరియా వచ్చిన ఇద్దరికీ ఇతర జబ్బులు ఉండటం వల్ల చనిపోయారు. డయేరియా రాకపోతే బ్రతికేవారు కావచ్చు. డయేరియాపై సీఎం రోజుకు మూడుసార్లు రివ్యూ చేస్తున్నారు. రేపు అత్యవసరంగా డ్రైన్‌లలో సిల్ట్ ,ముళ్ళ కంపలు తొలగించాలని ఆదేశాలిచ్చాను. ఎల్లుండి సాయంత్రం మరోసారి పిడుగురాళ్ల వస్తాను. 2014 – 19 లో టీడీపీ హయాంలో వర్షా కాలంలో స్పెషల్ డ్రైవ్ చేసే వాళ్ళం. గత ప్రభుత్వం ఆసియన్ ఇన్ఫ్రా బ్యాంక్ ఇచ్చిన 5300 కోట్లలో 200 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. ప్రభుత్వం ఇవ్వాల్సిన మ్యాచింగ్ ఫండ్ ఇవ్వకపోవడం తో నిధులు విడుదల కాలేదు. కేంద్రంతో ఉన్న సంబంధాలతో రాష్ట్రానికి నిధులు వచ్చేలా సీఎం ప్రయత్నం చేస్తున్నారు. ఆసియన్ ఇన్ఫ్రా బ్యాంక్, అమృత్ నిధులపై దృష్టి పెట్టాం.

5
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 12, జులై 2024

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వెంకట్రావు

గన్నవరం, మహానాడు:
రాష్ట్ర అభివృద్ధితోపాటు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన కందిపప్పు, బియ్యం అందించేందుకు ప్రత్యేక కౌంటర్ ను గురువారం ఉదయం గన్నవరం రైతు బజార్లో ఆయన ప్రారంభించి ప్రజలకు నిత్యావసరాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిత్యావసర ధరలు అదుపులో ఉండేవని, గత ప్రభుత్వ హయాంలో అన్ని ధరలతో పాటు నిత్యావసర ధరలు కూడా ఆకాశాన్నంటాయన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఉల్లిపాయ, టమోటా ధరలు గణనీయంగా పెరిగినపుడు రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే ఉల్లిపాయలు, టమోటా అందించి వినియోగదారులకు ఉశమనం కలిగించిన సంగతి గుర్తు చేశారు.

ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో బియ్యం కందిపప్పు ధరలు ఎక్కువగా ఉండటంతో వినియోగదారులకు నాణ్యమైన సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం మిల్లర్లతో మాట్లాడి పౌరసరఫరాల శాఖ ద్వారా కేజీ రూ.55.85 ఉన్న బియ్యాన్ని రూ.49లకు, కందిపప్పు బహిరంగ మార్కెట్లో కేజీ రూ.181 ఉండగా రూ.160లకే రైతు బజార్ల ద్వారా ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఇదే రీతిగా బహిరంగ మార్కెట్లో ధరలు పెరిగిన ప్రతిసారి తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి వినియోగదారులకు తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు అందించి ఉపశమనం కలిగించిందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఇసుక ధరలు ఆకాశాన్నిండటంతో ఉన్న నిర్మాణ రంగం కుదేలైందని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే ఇసుకను ఉచితంగా ఇవ్వడం వల్ల అటు లబ్దిదారులకు మేలు కలగడంతోపాటు నిర్మాణ రంగంపై




ఆధారపడిన కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండిటికీ ప్రాధాన్యతనిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఈ సందర్భంగా వెంకట్రవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, కోటగిరి వరప్రసాద్, దయాల రాజేశ్వరరావు, జాస్తి వెంకటేశ్వర రావు, ఫణి, పొట్లూరి ప్రసాద్, మద్దినేని వెంకటేశ్వరరావు, పడమట రంగారావు తదితర నాయకులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఈఓ ఆఫీస్‌లో కలవరం

● కృష్ణా జిల్లా కలెక్టర్ తనిఖీ

మచిలీపట్నం, మహానాడు:
అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సజావుగా అమలు జరపాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాశాఖ అధికారు



లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, యాప్ తీరుతెన్నులను జిల్లా విద్యాధికారి తహేరా సుల్తాన్ ను అడిగి తెలుసుకున్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి అందుతున్న బియ్యం, నూనె, కందిపప్పు, గుడ్లు, చిక్కీలు తదితర వస్తు సామాగ్రి వాటి వినియోగం విద్యార్థుల హాజరు ఎంతమంది విద్యార్థులకు గాను, ఎంతమంది భోజనం తింటున్నారు, ఎంతమంది తినడం లేదు, ఎందుకు తినడం లేదు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలల్లో ఏమైనా కావలసిన పనులకు సంబంధించి సిఎస్ఆర్ నిధులతో పూర్తి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో భోజన పథకం సరిగా అమలు అవుతుందా లేదా క్రమం తప్పకుండా పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలించాలన్నారు. ఎంఈఓలతో ప్రత్యేకించి ఒక వాట్సాప్ గ్రూప్ సిద్ధం చేసి ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తామన్నారు. వారితో త్వరలో ఒక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యావ్యవస్థను పటిష్ట పరుస్తామన్నారు.

ఈ తనిఖీలో జిల్లా విద్యాధికారితోపాటు ఏడీలు ఎం ఏ అజీజ్, మనోహర్ నాయక్, పర్యవేక్షకులు పవన్ కుమార్, సలీం, సముద్రేశ్వరరావు పాల్గొన్నారు.



# ఆగస్టు నెలాఖరుకు శ్రీశైలం, నాగార్జున సాగర్లు నిండే అవకాశం

అమరావతి, మహానాడు:
పశ్చిమ కనుమల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా నదిపై కర్ణాటక నిర్మించిన ఆల్మట్టి జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. రేపు ఉదయానికి ఇన్ ఫ్లో లక్ష క్యూసెక్కులను దాటే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆల్మట్టిలో నీటి నిల్వ 85 టీఎంసీలకు చేరింది. పూర్తి సామర్థ్యం 130 టీఎంసీలు. శుక్రవారం నాటికి రిజర్వాయర్ గేట్లు తెరిచే అవకాశం ఉంది.

ఎగువ నుంచి భారీ వరద వస్తోందని సెంట్రల్ వాటర్ కమిషన్ నుంచి హెచ్చరిక అందడంతో జలవిద్యుత్తు కేంద్రాల్లో ఉత్పాదన ప్రారంభించారు. ఆల్మట్టికి పోటెత్తుతున్న వరద మరో వారం రోజులు ఇలాగే కొనసాగితే శ్రీశైలానికి నీటి రాక మొదలవుతుంది. ఆగస్టు చివరి నాటికి శ్రీశైలం, నాగార్జున జలాశయాలు నిండే అవకాశం ఉంది.

ఆల్మట్టి దిగువన ఉన్న నారాయణపుర జలాశయంలో 25 టిఎంసీల ఖాళీ ఉంది. దాని కింద ఉన్న తెలంగాణాలోని జూరాల జలాశయం నీటి నిల్వ స్థానిక వర్షాలతో దాదాపు గా పూర్తి స్థాయికి చేరింది. అల్మట్టి, నారాయణపుర రిజర్వాయర్ల గేట్లు తెరిస్తే జూరాలలో జలవిద్యుత్తు కేంద్రాలను వినియోగంలోకి తెస్తారు. కృష్ణా ఉపనదలు తుంగ, భద్ర నదులపై రిజర్వాయర్లు వేగంగా నిండుతున్నాయి

# ప్రభుత్వంపై వైసీపీ నేతల విమర్శలు సిగ్గుచేటు

● ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు:
గుంటూరు చుట్టుగుంట సెంటర్లోని రైతు బజార్లో సబ్సిడీపై కందిపప్పు, బియ్యం కేంద్రాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... చౌకధరలకే పేదలకు నిత్యావసర వస్తువులు అందించడమే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తుందని,పేదలకు కందిపప్పు బియ్యం సరఫరాలో ఇబ్బందులు లేకుండా నిత్యావసరాల సరుకులు అందుబాటులోకి తేవడం కోసం దుకాణం ప్రారంభించారు. కందిపప్పు - 160రూ, బియ్యం రూ. 48/- లకు అందిస్తున్నట్లు తెలిపారు.

తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు కావస్తున్నా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తహసీల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఫోటోలు ఏర్పాటు చేయకపోవటం శోచనీయమని, అధికారులు ఇంకా వైసీపీ మత్తులోనే ఉన్నారని, త్వరలోనే మత్తు వదిలి పనిచేస్తారని ఆశిస్తునట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

అలాగే ఉచిత ఇసుక విషయంలో వైసీపీ నేతలు మతి



భ్రమించి మాట్లాడుతున్నారని ప్రజల మీద మోపిన భారాలను "చంద్రబాబు నాయుడు" ఒక్కోటి సులభతరం చేస్తున్నారని, రెట్టించిన సంక్షేమంతో ప్రభుత్వం పాలన మొదలు పెట్టి ప్రజల నుండి మన్ననలు పొందుతుందన్న అక్కసుతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని, అయినా ఇసుకను దోచుకొని, అనేక మంది భవన నిర్మాణ కార్మికుల ఆత్మహత్యలకు కారణమైన వైసీపీ నేతలు విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు.

# నేడు కాంగ్రెస్‌లోకి మరో బిఆర్ఎస్ ఎమ్మెల్యే

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణలో అధికార కాంగ్రెస్ 'ఆపరేషన్ ఆకర్ష్' ముమ్మరంగా కొనసాగిస్తోంది. నేడు మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హస్తం గూటికి చేరనున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇప్పటికే ఆయన ఒకసారి సీఎంను మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా ఎన్నికల తర్వాత బీఆర్ఎస్కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎమ్మెల్సీలు హస్తం తీర్థం పుచ్చుకున్నారు.



# ప్రజలను దోచుకుంటున్న జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు

(అభిమన్యు)

అమరావతి, మహానాడు:
జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు సెల్ రీచార్జీలను భారీగా పెంచాయి. జియో 12 నుంచి 25 శాతానికి పెంచితే, ఎయిర్ టెల్ 11 నుంచి 21 శాతానికి పెంచింది. ఈ పెంపుదలతో జియో, ఎయిర్ టెల్ కంపెనీల లాభాలు రూ.20 వేల కోట్లకు పెరుగుతాయని మీడియా చెబుతుంది. మరోవైపు, ఈ చార్జీల పెంపుదల ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటడంతో కుదేలైన తక్కువ ఆదాయం గల ప్రజలను, ముఖ్యంగా శ్రామిక వర్గాన్ని బాగా దెబ్బతీస్తుంటే ఈ చార్జీల పెరుగుదల పిడుగుపాటు అయింది. ఒక్కొక్క వినియోగదారుడి నుంచి వచ్చే సగటు ఆదాయం పెరుగుదల (యావరేజి రెవిన్యూ పర్ యూజర్) కోసం ఈ పెంపుదలను చేశామని టెలికం కంపెనీలు సమర్థించుకుంటున్నాయి.ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రకటన. ప్రయివేటు టెలికం కంపెనీలు ఇంత భారీగా చార్జీల ధరలు పెంచటానికి గల కారణం కనపడటం లేదు. జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు ఇప్పటికే అత్యధిక లాభాలు దండుకున్నాయనేది కాదనలేని సత్యం.




2023-24 ఆర్థికసంవత్సరంలో జియో రూ. 20,607కోట్లు నికర లాభం సంపాదించింది. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ టెల్ రూ.7467 కోట్లు నికరలాభం సంపాదించింది. అందుచేత, సామాన్య ప్రజలను పిండి వసూలు చేసే ఈ చార్జీల పెంపుదల బొత్తిగా అనవసరమైంది. టెలికం రంగంలో ట్రాయ్ (TRAI) నియంత్రణ సంస్థ ఉంది. లాభ దాహార్తితో పనిచేసే ప్రయివేట్ టెలికం కంపెనీలు ప్రజలను దోచుకోకుండా చూడటం కూడా ఈ ట్రాయ్ విధుల్లో ఒకటి. అయితే, ఆచరణలో ఈ ట్రాయ్ ప్రయివేట్ టెలికం కంపెనీల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. 2016లో జియో తన సేవలను ప్రారంభించి నప్పుడు నియంత్రణా సంస్థ నిబంధనలన్నిటినీ జియో అతిక్రమించింది. అప్పుడు ట్రాయ్ మూగజీవిలా చూస్తూ ఉండిపోయింది.

ఆ సమయంలో జె.ఎస్ దీపక్ అనే సీనియర్ అధికారి టెలికం డిపార్ట్మెంట్‌కి కార్యదర్శిగా ఉన్నారు. ఇతను జియో చేసిన తీవ్ర ఉల్లంఘనల పట్ల అభ్యంతరాలు లేవనెత్తుతూ, జియోపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ట్రాయ్ కి లేఖ రాశారు. ట్రాయ్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు సరికదా, మోడీ ప్రభుత్వం టెలికం డిపార్ట్మెంట్ నుంచి జెఎస్ దీపక్‌ని రాత్రికి రాత్రే బయటకు నెట్టింది. ఇటువంటి పరిస్థితుల్లో, బిఎస్ఎన్ఎల్ మాత్రమే టెలికం రంగంలో నిజమైన నియంత్రణా సంస్థగా పనిచేసింది. బిఎస్ఎన్ఎల్ నుంచి ఉన్న తీవ్ర పోటీ కారణంగా తమ ఇష్టానుసారం టారిఫ్ చార్జీలను పెంచలేకపోయాయి. ఈ పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఏమైనా, ఈరోజు దాకా బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి సేవలను ప్రారంభించలేకపోయింది. దీని ఫలితంగా ప్రవేటు కంపెనీలతో సమాన స్థాయిలో పోటీ పడటానికి అవరోధం ఏర్పడింది.

బిఎస్ఎన్ఎల్‌లో 4జి, 5జి సేవలు అందుబాటులో లేనందువల్ల బిఎస్ఎన్ఎల్ వినియోగ దారులు హై స్పీడ్ డాటా సేవలు పొందే అవకాశం కోల్పోతున్నారు. దీనితో తప్పనిసరై, వినియోగదారులు పెద్ద సంఖ్యలో బిఎస్ఎన్ఎల్‌ను వదిలి, జియో, ఎయిర్ టెల్ వైపు మరలుతున్నారు. ట్రాయ్ విడుదల చేసిన లెక్కల ప్రకారం, 2023-24 ఒక ఏడాదిలోనే బిఎస్ఎన్ఎల్ భారీస్థాయిలో 1.8 కోట్ల మంది వినియోగదారులను పోగొట్టుకుంది. 2024 మార్చి ఒక్క నెలలోనే 23.54 లక్షల మంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వదిలి వెళ్లారు. అదే నెలలో రిలయన్స్ జియో 21.43 లక్షల మంది కొత్త వినియోగ దారులను, ఎయిర్ టెల్ 17.5 లక్షలమంది కొత్త వినియోగదారులను పొందగలిగాయి. ఈ పరిణామాలన్నీ జియో, ఎయిర్ టెల్ భారీగా టారిఫ్ చార్జీలు పెంచడానికి ప్రోత్సహించాయి.

ఎందువలన ఇప్పటిదాకా బిఎస్ఎన్ఎల్ తన 4జి, 5జి సేవలను ప్రారంభించలేక పోయింది? ఎందువలనంటే మోడీ ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు రెండు ప్రతిబంధకాలు కల్పించింది. ఒకటి: 2019లో బిఎస్ఎన్ఎల్‌కు అప్పుడున్న 3జి నెట్వర్క్‌ను 4జి నెట్వర్క్‌గా అప్ గ్రేడ్ చేయడానికి అనుమతించలేదు. రెండు: తిరిగి 2020లో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌లతో విదేశీ అమ్మకందారుల నుంచి ప్రామాణికమైన 4జి పరికరాలను బిఎస్ఎన్ఎల్ కొనుగోలు చేయటాన్ని నిషేధించారు. భారతదేశ పరికరాల తయారీదారుల నుంచి మాత్రమే 4జి పరికరాలు బిఎస్ఎన్ఎల్ కొనవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

2023 మే నెలలో, మాజీ సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఇక కొద్ది వారాలలో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు ప్రారంభిస్తుందని, అదే ఏడాది నవంబరు లేక డిసెంబర్ నాటికల్లా ఈ సేవలనే 5జికి అప్‌గ్రేడ్ చేస్తామని గొప్పలు చెప్పారు. అయితే, బిఎస్ఎన్ఎల్ కనీసం 4జి సేవలను సైతం ఈనాటికి కూడా ప్రారంభించలేకపోయింది ఈ కారణాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (BSNLEU), బిఎస్ ఎన్ఎల్ తన కస్టమర్లకు 4జి సేవలు అందించడానికి వోడాఫోన్ ఐడియానెట్వర్క్‌ను వాడుకోవడానికి అనుమతివ్వమని డిమాండ్ చేసింది. వోడాఫోన్ ఐడియాలో ప్రభుత్వమే అతిపెద్ద వాటాదారిగా ఉన్నప్పుడు, ఈ ప్రతిపాదనను తేలికగా అమలులో పెట్టవచ్చు. కానీ అలా జరగలేదు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఈ డిమాండ్‌ను అమలులో పెట్టమని దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించింది.

జియో, ఎయిర్ టెల్ తమ చార్జీలను భారీగా పెంచిన సందర్భంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, బిఎస్ఎన్ఎల్ తక్షణమే 4జిసేవలు ప్రారంభించ టానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, దానిని త్వరగా 5జిగా అప్‌గ్రేడ్ చేయాలని సమాచార శాఖ మంత్రికి మరోసారి లేఖ రాసింది. 4జి, 5జి సేవలు ప్రారంభిస్తే సామాన్య ప్రజానీకానికి హైస్పీడ్ డాటా సేవలను, తక్కువ టారిఫ్ చార్జీలతో బిఎస్ఎన్ఎల్ అందించగలుగుతుంది.


జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 12, జులై 2024
















## ప్రజాదర్బార్‌కు విశేష స్పందన

సామాన్య ప్రజానీకం పడుతున్న కష్టాలు, వారి సమస్యల పరిష్కారం కోసం నేను నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఉండవల్లి నివాసంలో 16వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. నేరుగా మంత్రి లోకేష్‌ను కలిసి ప్రజలు తమ సమస్యలు తెలియజేశారు. సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని మంగళగిరికి చెందిన ఉద్యోగులు కోరారు. రాజధాని అమరావతిలో అసైన్డ్ భూముల విక్రయంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని, యర్రబాలెం, నవులూరు, నిడమర్రు, బేతపూడి, కురగల్లుకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలో రేషన్ అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని పి.నాగ సురేష్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీలకు సరఫరా చేసిన గుడ్లకు గతేడాది డిసెంబర్ నుంచి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని పంపిణీదారులు కోరారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రేషన్ కార్డుతో పాటు పెన్షన్, ఆరోగ్య శ్రీ సదుపాయాలు కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని స్వీకరించి ఆయా సమస్యలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు పంపి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి నారా లోకేష్ ఆదేశాలు జారీచేశారు.








7

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 12, జులై 2024

# ఆర్థిక మంత్రితో గొట్టిపాటి లక్ష్మి భేటీ

విజయవాడ, మహానాడు:

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కేశవ్‌ని మన దర్శి తెలుగుదేశం- జనసేన - బిజెపి కూటమినేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి , డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో గురువారం మంత్రి చాంబర్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్నారు. అనుభవజ్ఞులు, సీనియర్ నాయకులు పయ్యావుల ఆర్థిక మంత్రిగా ఆంధ్ర రాష్ట్ర పురోభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభినందించారు. దర్శి నియోజక వర్గంలో అభివృద్ధికి సహకారాన్ని అందించాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఒక సోదరిగా డాక్టర్ లక్ష్మి ప్రజల కోసం తనను ఎప్పుడైనా కలవచ్చునే తెలిపారు. ఆర్థిక మంత్రితో గొట్టిపాటి లక్ష్మి భేటీ దర్శి అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పవచ్చు.





## కన్నాను పరామర్శించిన కొమ్మాలపాటి

సత్తెనపల్లి, మహానాడు:

ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకుని గుంటూరులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణను గురువారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కలిసి కన్నాను పరామర్శించారు.

## తెదేపా కార్యాలయంపై దాడి కేసు

- వైసీపీ నేతలకు ఊరట

మంగళగిరి, మహానాడు:



ఏపీ హైకోర్టులో వైసీపీ నేతలకు ఊరట దక్కింది. 2021లో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో సజ్జల, దేవినేని అవినాశ్, లేళ్ల అప్పిరెడ్డి, రఘురామ్, ఆళ్ల రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు ఈ నెల 16 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. మరోవైపు చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌కు సైతం చర్యలు తీసుకోవద్దంది.

## ఐజీని కలిసిన గొట్టిపాటి లక్ష్మి

గుంటూరు, మహానాడు:

గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని దర్శి తెలుగుదేశం కూటమి నేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు మర్యాదపూర్వకంగా కలుసు



కున్నారు. గుంటూరులోని డిఐజి క్యాంపు కార్యాలయంలో గురువారం ఐజీతో భేటీ అయ్యారు. దర్శి నియోజకవర్గంలో శాంతిభద్రతలపై తీసుకోవాల్సిన జాగ్రత్త లపై చర్చించారు. ఎన్నికల సమయంలో ఆ తర్వాత వైసీపీ దాడులపై పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకొని పనిచేయాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా ప్రశాం తంగా జీవించేందుకు పోలీస్ సిబ్బంది సహకరించాలని కోరారు.



ఇటీవల కుడి చేతికి శస్త్ర చికిత్స చేయించుకున్న సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణని గుంటూరులోని వారి స్వగృహంలో పరామర్శిస్తున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి

రూ.7.50 కోట్ల రోల్స్ రాయిస్ స్పెక్ట్రా కారులో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్. హైదరాబాద్‌లో రోల్స్ రాయిస్ స్పెక్ట్రా కారును కొనుగోలు చేసిన మొట్టమొదటి వ్యక్తి రామ్ చరణ్ కావడం విశేషం.




## రాష్ట్ర ప్రగతి కోసం... మానవ వనరుల

# అభివృద్ధి కోసం పార్లమెంటులో చర్చించండి

- ఎన్డీఏ కూటమి, జనసేన పక్షాన మాట్లాడండి
- టెంపుల్ టూరిజం, ఏకో టూరిజంలపై దృష్టి సారించండి
- ప్రతి నెలా ఒక రోజు పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండండి
- ఎంపీలతోపాటు పార్టీ ఎమ్మెల్యేలంతా ఈ నిబంధన పాటించాలి
- జనసేన ఎంపీలకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం



మంగళగిరి,మహానాడు:

రాష్ట్ర ప్రగతి, మానవనరుల అభివృద్ధి, టూరిజం వంటి ముఖ్యాంశాలను పార్లమెంటు సమావేశాల్లో చర్చకు వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ పక్షాన ఎంపికైన ఇరువురు పార్లమెంటు సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 22 నుంచి పార్లమెంటు సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఈ రోజు సాయంత్రం పవన్ కళ్యాణ్‌ని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిశారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, మెడికల్ టూరిజంలపై దృష్టి పెట్టాలని, ఇటువంటి ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అనుకూలమో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎంపీలకు తెలిపారు.

సత్వర ఉద్యోగ అవకాశాలు పెరిగే టూరిజం, సర్వీస్ రంగాలపై దృష్టి సారిస్తూ ఇవి రాష్ట్రంలో అమలయ్యే విధంగా కేంద్రంలోని మంత్రులతో మాట్లాడాలన్నారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో పరిశోధనలపై బాగా దృష్టి సారిస్తే మెరికల్లాంటి యువ శాస్త్రవేత్తలు బయటకి వస్తారని, కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అవకాశాలు, మార్గాలు లేక యువత పరిశోధనా రంగం వైపు రాలేకపోతున్నారని, మనం సరైన దిశగా వారికి అవకాశాలు కల్పిస్తే స్వల్ప ఖర్చుతో ప్రజలకు ఉపయోగ పడే ఎన్నో ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తా యన్నారు.

అదే విధంగా గ్రామీణాభివృద్ధి, గ్రామాల్లో రోడ్లు, మంచినీరు అందించడానికి కేంద్రం నుంచి ఇతోధికంగా నిధులు రాబట్టాలని వారికి సూచించారు.

### సమష్టి విజయం తాలూకు భావన ప్రతి చోటా ప్రతిబింబించాలి

ఎన్నో కష్టనష్టాలకోర్చి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసుకుని సమష్టిగా ఈ ఎన్నికల్లో విజయం సాధించామని అదే సమష్టి భావన, కృషి ప్రతి విషయం లోనూ ప్రతిబింబించాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

ఏదైనా ఒక పథకం సాధించినప్పుడు అది వ్యక్తిగతంగా కాకుండా ఎన్డీఏ కూటమి పక్షాన, జనసేన పక్షాన సాధించు కున్నట్టు చెప్పడం మనలోని సమష్టితత్వాన్ని వెల్లడిస్తుందని వ్యక్తు లకు రావలసిన పేరు ప్రతిష్టలకు సంబంధించి నేను సందర్భో చితంగా ప్రతిస్పందిస్తానని వెల్లడించారు. జనసేన నుంచి లోక్ సభలో స్థానం పొందిన ఇద్దరూ పార్టీ పేరు ప్రతిష్టలను ఇనుమ డింపచేయాలని అన్నారు.

ఇద్దరు ఎంపీలతోపాటు నాతో సహా మొత్తం 21 మంది శాసనసభ్యులు ఒక రోజు అయినా పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఒకపూట తమ నియోజక వర్గాల నుంచి వచ్చే వారికి, మరోపూట అన్ని ప్రాంతాల నుంచి వచ్చే వారిని కలుసు కుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఈ నిబంధనను తక్షణం ప్రతి ఒక్కరు అమలు చేయాలని కోరారు.

### కూరగాయల గుచ్ఛం బహూకరణ

పవన్ కళ్యాణ్‌కి ఈ సందర్భంగా ఇరువురు ఎంపీలూ కూరగాయల గుచ్ఛాన్ని అందచేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తనను కలిసేందుకు వచ్చే వారు కళ్లకు ఇంపుగా కనిపించేవి, కనులకు నిండుగా కనబడేవి కాదు... పది మందికి కడుపు నింపేవి తీసుకువస్తే బాగుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మా ఎంపీలు ఇచ్చిన కూరగాయల బొకే నన్ను ఆనందానికి గురిచేసింది. వారి స్ఫూర్తిని అంతా కొనసాగించాలి. పూల బొకేలతో డబ్బు వృథా చేయొద్దు. విగ్రహాల కోసం ఇబ్బంది పడవద్దు. శాలువాలు అసలే తేవద్దు. వాటికి వెచ్చించే మొత్తంతో కష్టాల్లో ఉన్న ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున త్వరలో అన్న క్యాంటిన్లు రానున్నాయి. వాటికి ఉపయోగపడేలా టోకెన్స్ లాంటివి తీసుకొని ఇవ్వండి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పి.హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో సీఎం చంద్రబాబు పర్యటన

- అనకాపల్లి, విజయనగరం, విశాఖ జిల్లాలో సాగిన ముఖ్యమంత్రి పర్యటన
- పోలవరం ఎడమ కాలువ, భోగాపురం ఎయిర్ పోర్ట్, మెడ్ టెక్ జోన్‌ను పరిశీలించిన సీఎం
- జిల్లాలోని ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల స్థితిగతులపై ఎయిర్ పోర్ట్ లో రివ్యూ చేసిన సిఎం
- ఆయా శాఖల ముఖ్యకార్యదర్శులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారుల హాజరు

విశాఖపట్నం, మహానాడు:

రివ్యూలో ముఖ్యమంత్రి చర్చించి ఇచ్చిన ఆదేశాలు, ప్రస్తావించిన అంశాలు:

ప్రజలు కూటమిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. మళ్లీ 1995 నాటి సిఎం అని ప్రకటించాను. పాలన పరుగులు పెట్టాలి. అధికార యంత్రాంగం బాధ్యతతో పనిచేయాలి.

నన్ను సంతోష పరిచే విధంగా అధికారులు వ్యవహరించవద్దు. ప్రజలకు మేలు చేసేలా పని చేయండి. రెడ్ కార్పెట్లు వద్దు. మాది సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనేది మా విధానం.

గత ప్రభుత్వ 5 ఏళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు తీవ్ర నష్టం జరిగింది. ఉత్తరాంధ్రలో తాగునీటి ప్రాజెక్టులు అన్నీ మూలనపడ్డాయి. పుష్కర లిఫ్ట్ నుంచి అనకాపల్లికి నీరు తేవాలి అంటే రూ.800 కోట్లు ఖర్చుపెట్టాలి. ఇది పూర్తి అయితే 2 లక్షల ఎకరాలకు నీరు వస్తుంది.

విశాఖ పట్టణానికి కూటమి రుణపడి ఉంది. మాకు అలాంటి ఆదరణ ఈ ప్రాంతంలో ఉంది. విశాఖ అంటే హుద్ హుద్ ముందు...హుద్ హుద్ తరువాత అనే



విధంగా మార్చాం. ఆ సమయంలోనే కొత్త ఎయిర్ పోర్టు గురించి ఆలోచన చేశాం. భోగాపురం ఎయిర్ పోర్ట్ తెచ్చాం. 2026 నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి చేస్తాం. మరో 500 ఎకరాలు కూడా ఇచ్చి....ఎయిర్ పోర్ట్ అభివృద్ధి చేస్తాం.

ఎయిర్ పోర్ట్ కు అనుబంధంగా ఉండే రోడ్లను అభివృద్ధి చేయాలి. 12 జంక్షన్ల వద్ద ఉన్న సమస్యను పరిష్కరించాలి. స్టేట్ హైవేకు కూడా ఎయిర్ పోర్టుతో కనెక్టివిటీ పెంచాలి.

విశాఖ నుంచి భోగాపురం వరకు వయా భీమిలి మీదుగా బీచ్ కారిడార్ అభివృద్ధి చేయాలి. రానున్న రోజుల్లో ఇవన్నీ చేపట్టి పూర్తి చేయాలి.

మెడ్‌టెక్‌జోన్‌ను మరింత అభివృద్ధి చేయాలి. తదుపరి ఫేజ్ అభివద్ధి చేయాలి. దీనిపై ప్రణాళిక సిద్ధం



చేయాలని కూడా ఆదేశించాను.

బీచ్ రోడ్‌ను శ్రీకాకుళం వరకు తీసుకుపోవాలి. మూలపేట వరకు రోడ్లను విస్తరించాలి.

మెట్రో ప్రాజెక్టును మళ్లీ పట్టాలు ఎక్కించాలి. నాడు స్థలం ఇచ్చిన దగ్గరే ట్రైబల్ యూనివర్సిటీ మొదలు పెడతాం.

రైల్వే జోన్‌కు అవసరమైన ల్యాండ్ ఇవ్వలేదనే వివాదం ఉంది. వాళ్లకు ఆమోద యోగ్యమైన స్థలం ఇచ్చి రైల్వే జోన్ పనులు పూర్తిచేయాలి

పంచగ్రామాల సమస్యను, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలి.

గంజాయి విషయంలో చిన్న పొరపాటు కూడా జరగకూడదు. గంజాయిని పూర్తిగా నిర్మూలించాలి.

గంజాయి, డ్రగ్స్ అనేది ఎక్కడా కనిపించకూడదు. పోలీసులు ఉక్కుపాదం మోపాలి

తప్పు చేసిన వారి ఆఫీసుల వద్ద నిరసనలు అవసరం లేదు. చట్ట ప్రకారం మనం ముందుకు వెళ్దాం.

విశాఖ పోర్టులో పొల్యూషన్ ను తగ్గించాలి. దీనిపై ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలి.

ఎన్టిపిసి పవర్ స్టేషన్‌ను గ్రీన్ పవర్ స్టేషన్‌గా చేసేందుకు ముందుకు వచ్చారు. దీనిపై ఇప్పటికే చర్చలు జరిపాము.

విశాఖలో మంచి తాగునీటిని అందించాలి. నేరుగా ట్యాప్ నీరు తాగే పరిస్థితి రానున్న రోజుల్లో రావాలి. ఆ స్థాయిలో నీటి శుద్ధి జరగాలి.



పోలవరం నీరు వస్తే విశాఖకు తాగునీటి సమస్యపరిష్కారం అవుతుంది.

సింహాచలం భూముల్లో చాలా మంది ఇళ్లు కట్టు కున్నారు. అన్నీ పరిశీలించి వాళ్లకు అనుమతులు ఇవ్వండి. ఇలాంటి చోట కొంచెం హ్యూమన్ యాంగిల్ తో నిర్ణయాలు తీసుకోండి.

విశాఖలో పెద్దఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి. బలవంతంగా భూములు తీసుకున్న వారి నుంచి మళ్లీ స్థలాలు వెనక్కి ఇప్పించాలి. భూ కబ్జాలు చేసేవారిపై కఠినంగా వ్యవహరించండి.

ఇవన్నీ రానున్న రోజుల్లో ఒక్కొక్కటిగా జరగాలి. ప్రతి అధికారి బాధ్యతగా, జవాబుదారీగా ఉండాలి.

ప్రభుత్వం ఇకపై పరుగులు పెడుతుంది. అధికారులు కూడా ఆ స్పీడుకు సిద్ధం కావాలి.

వాలంటీర్లు లేకపోతే పింఛన్లు ఇవ్వలేరు అన్నారు. కానీ సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేశాం.

చోడవరం -మాడుగుల మధ్యలో సెజ్ తీసుకు వస్తాం.అవసరం అయిన భూములపై పరిశీలన జరపాలి.

13.5 శాతం నుంచి 10.3కు గ్రోత్‌రేట్ పడిపో యింది. దీని వల్ల ఒక శాతనికి రూ.15 వేల కోట్ల చొప్పున రూ.45 వేల కోట్ల రెవెన్యూ జనరేషన్ తగ్గి పోయింది. ఆ డబ్బు వచ్చి ఉంటే ఈ ఇబ్బందులు ఉండేవి కావు. అందుకే అభివృద్ధికి, వెల్ఫేర్ కు సంబంధం ఉంది. అభివృద్ధి చేస్తే సంపద వస్తుంది...ఆ సంపదతో మళ్లీ సంక్షేమం అందించేలా ఉండాలి.

రాష్ట్రంలో ఎకనమిక్ యాక్టివిటీ ఆగిపోయింది. ఇప్పుడు అన్నీ మొదలు కావాలి ఇప్పుడు ప్రజల్లో పెద్ద రిలీఫ్ కనిపిస్తోంది.

రైట్ మ్యాన్ రైట్ ప్లేస్‌లో పెట్టడంపై దృష్టిపెట్టాను. మొన్నటి ఎమ్మెల్యే అభ్యర్థుల విషయంలో రైట్ మ్యాన్ రైట్ ప్లేస్ అయ్యింది.

ఇప్పుడు అధికారులను కూడా రైట్ మ్యాన్ రైట్ ప్లేస్‌లో ఉండాలి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 12, జులై 2024

# ఎకనమిక్ హబ్‌గా భోగాపురం

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీకాకుళం కూడా కలిసే అవకాశం ఉంది. ఎందుకంటే శ్రీకాకుళం 50 కిలోమీటర్లు, విశాఖపట్నం 50 కిలోమీటర్లు. ఆ సెంటర్ లో ఈ ఎయిర్‌పోర్టు వస్తోంది. ఫేజ్–1లో భోగాపురం వరకు బీచ్ రోడ్డు, ఫేజ్–2లో ఇంకో 50 కిలోమీటర్లు శ్రీకాకుళం, ఫేజ్–3లో మూలపేట పోర్టు వరకు రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీంతో మూలపేట నుంచి సమాంతర హైవే, బీచ్ రోడ్డు ఇప్పుడున్న హైవేకు అనుసంధానమైతే, మధ్యలో కొన్ని కనెక్టివిటీలు పెట్టుకుంటే పారిశ్రామికా భివృద్ధికి ఇదొక అద్భుత నగరంగా మారుతుంది. మరో నగరం, ప్రాంతం కూడా దీనికి తలదన్నేలా ఉండవు. ఎప్పట్నుంచో చెబుతున్నా.. ఇదే నా కల. దానిని ఇప్పుడు సాకారం చేసుకునే పరిస్థితి వచ్చింది.

### రూ.4,700 కోట్లతో ఫేజ్-1 ప్రారంభం.

ఈ ఎయిర్‌పోర్టును మనం చూస్తే.. 20 మే 2015న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నేను వచ్చిన వెంటనే తెలియజేశాను. 7 అక్టోబర్ 2016న కేంద్ర ప్రభుత్వం ఇందుకు ఆమోదం తెలిపింది. దీనికి అప్పట్లో 2,700 ఎకరాలు కావాలని అనుకున్నాం. 2,700 ఎకరాలు అక్వైర్ చేశాం. 2023 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే వీళ్లు వచ్చి మొత్తం టింకర్ చేశారు. యాదృచ్ఛికంగా ఉత్తరాంధ్ర బిడ్డ రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ ప్రాజెక్టు కట్టేవాళ్లు, డెవలపర్ కూడా ఉత్తరాంధ్ర వాళ్లే. ఈ ప్రాంతం యొక్క అభివృద్ధి ధ్యేయంగా ఇద్దరూ కూడా దీన్ని డెవలప్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం విశాఖపట్నం ఎయిర్‌పోర్టు 2.8 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్టు 4.5 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందించేలా స్టార్ట్ అవుతుంది. దీని కెపాసిటీ 45 మిలియన్ ప్రయాణికులకు సేవలు అందించే అవకాశం ఉంది. అదే సమయంలో రూ.4,700 కోట్లతో ఫేజ్–1 ప్రారంభిస్తున్నారు. 2200 ఎకరాలు వీరి ఆధీనంలో ఉన్నాయి, ఇంకొక 500 ఎకరాలు కూడా ఇవ్వడానికి ఆమోదం తెలుపుతున్నాం.

### ఎకనమిక్ హబ్‌గా భోగాపురం..

వీరంతా స్పష్టమైన యాక్షన్ ప్లాన్ తీసుకుని రావాలి. ఎన్ని ఉద్యోగాలు కల్పించగలరు, ఏ యాక్టివిటీస్ తీసుకొస్తారు, ఎలా అభివృద్ధి చేస్తారనే దానిపై నివేదిక కోరాం. ఈ ఎయిర్ పోర్టు కనుక పూర్తయితే రాయగఢ్, కోరాపూర్, మల్కన్ గిరి, ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాలకు అనుసంధానం ఏర్పడుతుంది. రివ్యూలో కొన్ని చిన్న చిన్న సమస్యలను కూడా మా దృష్టికి తీసుకొచ్చారు. ఒకటి



ప్రాజెక్టును ఆడుకునే పరిస్థితికి తెచ్చారు. ఇప్పుడు మరలా మొదటికి వచ్చింది. ఒక 500 ఎకరాలు తీసుకోవడం, లేనిపోని సమస్యలు క్రియేట్ చేశారు. శంకుస్థాపన చేసిన దానికి మళ్లీ శంకుస్థాపన చేశారు. మొత్తానికి వారి పిల్ల చేష్టలు, పిచ్చోళ్ల చేష్టలతో దీన్ని అతలాకుతలం చేసే పరిస్థితికి వచ్చారు.

నేటి వరకు 31.8 శాతం పనులు పూర్తయ్యాయి. నేను ఎయిర్ పోర్టు నిర్మాణ పనులపై సమీక్ష చేయడం జరిగింది. నేషనల్ హైవే నుంచి 6 కిలోమీటర్ల మేర రోడ్ కనెక్టివిటీ, పాత నేషనల్ హైవేలో 12 చోట్ల కనెక్టివిటీ, జంక్షన్లను అభివృద్ధి చేయాలి. ఏ ఎయిర్‌పోర్టుకైనా కనెక్టివిటీ చాలా ముఖ్యం. హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు తీసుకొచ్చాం. ఔటర్ రింగ్ రోడ్డు వల్ల ఎక్కడ నుంచి బయలుదేరినా నేరుగా విమానాశ్రయానికి చేరుకోవచ్చు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్టును కూడా అదేవిధంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం.



దీంతో ఈ ప్రాంతం ఒక ఎకనామిక్ హబ్ గా తయారవుతుంది. ఇక్కడ యువత వేరే ప్రాంతాలకు వెళ్లే పరిస్థితులు రావు. అలాంటి ప్రాజెక్టులు చాలా చేశాం.

### ఉత్తరాంధ్ర రుణం తీర్చుకుంటాం..

ఈరోజు నేను ఇక్కడకు ప్రధానంగా వచ్చింది కూడా మా ఎన్డీఏ కూటమికి ఉత్తరాంధ్ర బ్రహ్మరథం పట్టారు. ఓట్ల వర్షం కురిపించారు. రాష్ట్రమంతా సునామీ, ఆ సునామీలో నెంబర్ వన్ ఉత్తరాంధ్ర. నేను కూడా సందేశం ఇవ్వాలనే ఇక్కడకు వచ్చాను. ఎప్పుడూ కూడా ఓట్లు వేసిన వర్గాలను కానీ, ప్రాంతాలను మర్చిపోవడం సబబు కాదు. అందరికీ న్యాయం చేస్తాం కానీ ఉత్తరాంధ్రకు అదనంగా చేయాల్సి ఉంది. ఆ నమ్మకం కూడా మామీద పెట్టుకున్నారు. నా పర్యటనల షెడ్యూల్ కూడా మీరు చూస్తే జిల్లాల పర్యటనలో మొదటగా ఉత్తరాంధ్రకే వచ్చాను. తర్వాత రాయలసీమకు వెళ్తున్నాను. నేను మీ అందరికీ హామీ ఇస్తున్నాను. 2026, వాళ్లు జూన్ అంటున్నారు నేను ఇంకా ముందే పూర్తి చేయమంటున్నాను. 2026 జూన్ 30న వచ్చి దీనిని ఆపరేషన్ చేయాలి. అందుకు పూర్తిగా సహకరిస్తాం.

ఈ ప్రాజెక్టును పరిగెత్తిస్తాం. రామ్మోహన్ నాయుడుకు చెప్పాను.. నేను పోలవరాన్ని ఎలా అయితే రెగ్యులర్‌గా సమీక్షిస్తానో, మీరు కూడా అలా చేయమని కోరాను. అన్నీ సిద్ధంగా ఉన్నాయి. దీనిని పూర్తి చేసే బాధ్యత తీసుకోవాలి. విమానాయానశాఖ మంత్రిగా మీ అనుభవం కూడా ఉపయోగపడుతుంది. అన్ని ఎయిర్‌పోర్టులను చూసిన తర్వాత




యూజర్స్ ఫ్రెండ్లీ, లేటెస్ట్ టెక్నాలజీస్‌తో ఒక మోస్ట్ మోడరన్ ఎయిర్‌పోర్టు. విశాఖపట్నం రావాలి దానికి దోహదం చేయమని కోరాను.

### హిస్టారికల్ విక్టరీ.. ఐ యామ్ వెరీ హ్యాపీ..

నేను మొదటి ఎయిర్‌పోర్టును జీఎంఆర్ కు ఇచ్చినప్పుడు చాలా టెస్ట్ చేశాను. 20–30 నమూనాలు తయారు చేశారు. అప్పుడే దేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు వచ్చాయి. హైదరాబాద్‌తో ప్రారంభమైన తర్వాత వీళ్లు అభివృద్ధి చెందారు, దేశం అభివృద్ధి చెందింది. అభివృద్ధికి ఒక మూలంగా, గ్రోత్ ఇంజన్‌గా విమానాశ్రయాల డెవలప్ రూల్ తయారైంది. అవసరమైతే మళ్లీ వస్తాను.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు సమాంతరంగా మరో 5–6 ఎయిర్‌పోర్టులు వస్తాయి. కుప్పం, దగదర్తి, నాగార్జునసాగర్ అలాగే మూలపేట కూడా ఆలోచిస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమే.. విశాఖపట్నం రుణం తీర్చుకుంటాం. వీళ్లు చూపించిన అభిమానానికి ఎన్ని సమస్యలున్నా సపోర్ట్ గా ఉంటాం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌గారికి కూడా పూర్తి సపోర్ట్ ఉండే ప్రాంతమిది. అందుకే టీడీపీ, బీజేపీ, జనసేన కలిసిన తర్వాత ఒక సునామీ క్రియేట్ చేశారు. హిస్టారికల్ విక్టరీ వచ్చింది. ఐ యామ్ వెరీ హ్యాపీ..







# ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తైతే ప్రతి ఎకరాకు సాగునీరు

(మొదటిపేజీ తరువాయి..)


వచ్చి డయాఫ్రం వాల్‌ను గోదావరిలో కలిపేశారు. కాఫర్ డ్యామ్ లు డ్యామేజ్ అయ్యాయి. 2021 జూన్‌లో నీళ్లు రావాల్సి ఉండగా నిర్వీర్యం చేశారు. పోలవరం రాష్ట్రానికి వరం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి పోలవరం ద్వారా గోదావరి నీళ్లు తీసుకొస్తే ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చు. కరువు అనే సమస్య ఉండదు. గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరం పూర్తవ్వడానికి ఆలస్యం అవుతోంది. అందువల్ల పురుషోత్త పట్నం, పుష్కర్ లిఫ్ట్ ద్వారా 2,500 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావచ్చు. అండర్ పాస్ లకు కూడా టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేస్తాం.' అని సీఎం తెలిపారు.

### నదుల అనుసంధానంతో కరవు నివారణ

'ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో కుడి కాలువ 214 కి.మీ పూర్తి కావాల్సి ఉంది. మొదటి విడతగా కాలువను 93 కి.మీ పూర్తి చేయడానికి రూ.800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో లక్ష ఎకరాలకు అనకాపల్లి పరిధిలో నీరందించవచ్చు. ఇప్పుడే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. యాక్షన్ ప్లాన్ తయారు చేశాక మరింత వేగవంతంగా పనులు పూర్తి చేస్తాం. ఉమ్మడి తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు పోలవరం కుడి కాలువ ద్వారా సాగునీరు అందించవచ్చు. 23 టీఎంసీల నీళ్లతో అనకాపల్లి జిల్లాలో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరందించవచ్చు. రూ.800 కోట్లు ఖర్చు చేసి 93వ కి.మీ వరకు 2.20 లక్షల ఎకరాలకు నీరందించేందుకు మొదటి విడతలో పనులు పూర్తి చేస్తాం. ఈ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంశధార నది దాకా వెళ్తుంది. వంశధార–గోదావరి–కృష్ణా–పెన్నా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాం." అని సీఎం స్పష్టం చేశారు

### గత ప్రభుత్వ అసమర్థత కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు మూత

"ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాకర్టీ రైతులకు కూడా హామీ ఇస్తున్నా.. గత అసమర్థ ప్రభుత్వం కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు పడకేశాయి. ఇక్కడి రైతులకు కూడా న్యాయం జరగాలి.. వారి భాగస్వామ్యంతోనే ఫ్యాక్టరీలు నడవాలి. రైతులకు న్యాయం చేస్తాం. శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తాం. నేను కష్టపడతాను.. సంపద సృష్టించి ఆదాయం పెంచి పేదలకు పంచుతాం. మీకు వెసులుబాటు ఇవ్వాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. దేశంలో ఎక్కడా ఇవ్వని విజయాన్ని ఏపీ ప్రజలు ఎన్డీయేకు ఇచ్చారు. ఇది చారిత్రక విజయం. 95 వేల మెజారిటీతో అభ్యర్థులను గెలిపించారు. మీ రుణం తీర్చు



కోవడం మా బాధ్యత. దొంగ మాటలు చెప్పే వాళ్ల మాటలు నమ్మి బజారులో తిరగనిస్తే బతుకులు ఏమవుతాయో ఆలోచించాలి." అని సీఎం పిలుపునిచ్చారు

### విశాఖ స్టీల్ ప్లాంట్‌పై తప్పుడు ప్రచారం

"విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నాం.. కానీ ఒక పనికి మాలిన పార్టీ ఉంది.. ఆ పార్టీ నేతల పొట్ట నిండా అబద్ధాలే. వారికి కల వచ్చిందంటా... అమ్మడానికి నేను ఒప్పుకున్నానంట. తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు. "విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు" అని పోరాడి ఫ్యాక్టరీని సాధించుకున్నాం. నాడు ప్రైవేట్ పరం చేస్తామని ప్రతిపాదనలు వచ్చినప్పుడు నేను పోరాడి అడ్డుకున్నా. కేంద్రం నుండి ఆర్థిక సాయం కూడా తీసుకొచ్చాం. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునే బాధ్యత మాదే. అబద్ధాలు చెప్పే వారి మాటలు ఖండిస్తూ వాస్తవాలు చెప్పాలి. కరుడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచేశారు..వీళ్లను వదలిపెట్టను. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేస్తా." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### జగన్ అనే భూతాన్ని భూ స్థాపితం చేయాల్సింది ప్రజలే





"సూపర్–6 హామీలు కూడా త్వరలో అమలు చేస్తాం.. ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం. 30 రోజులు కూడా కాలేదు.. అయినా చెప్పినమాట ప్రకారం పింఛన్ ను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయిలు కలిపి రూ.7 వేలు ఒకేసారి అందించాం. దేశంలోనే ఇదొక చారిత్రాత్మక ఘట్టం. మొదటి సంతకం డీఎస్సీపైనే పెట్టి 16,347 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపాం. మీ భూములు కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను కూడా రద్దు చేశాం. 183 అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి ప్రారంభించబోతున్నాం. పేదవాడికి అన్నం పెడితే సహించలేని మనస్తత్వం గత ప్రభుత్వానిది. పెట్టుబడిదారులతో మాట్లాడుతుంటే, మీ రాష్ట్రంలో భూతం ఉంది... అది లేస్తే ఏమవుతుందోనని అన్నారు. ఆ భూతానికి భూత వైద్యం చేసి శాశ్వతంగా భూ స్థాపితం చేసే బాధ్యత ప్రజలకే అప్పజెప్పామని వారితో చెప్పా. ఆ భూతాన్ని కంట్రోల్ చేసే వైద్యులు ప్రజలే." అని అన్నారు.

### కార్పెట్ కల్చర్ అధికారులు వీడాలి

"ప్రజల ఆదాయం పెంచే మార్గం చూస్తాం. స్కిల్ గణన చేసి యువతలో నైపుణ్యం పెంచేందుకు శ్రీకారం చుట్టబోతున్నాం. ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పి అందిస్తున్నాం. నేను, పవన్ కళ్యాణ్, మోదీ చెప్పిన మాటలను ప్రజలు నమ్మి విశ్వసించారు. నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేస్తాం. సచివాలయ సిబ్బందితో ఒకే రోజు పింఛన్లు అందించాం...కానీ నాటి ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ సాధ్యం కాదని చెప్పింది. పెంచిన పింఛన్లు ఇస్తూనే ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందించాం. మాపై అభిమానం అనే పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. ప్రజలు కూడా నేతలకు సహకరించాలి.

మీ శ్రేయస్సే మా అభిమతం. నవ్వినా కొట్టే వ్యక్తి మొన్నటిదాకా పాలించారు. మీరంతా సంతోషంగా ఉండాలి.. మీ సంతోషం కోసం మేము పని చేస్తాం. గత ముఖ్యమంత్రి ఎక్కడికైనా వస్తే చెట్లు నరికి, పరదాలు కట్టి, షాపులు మూయించేవారు. ఇక్కడ అధికారులు కార్పెట్లు వేశారు. ఇక్కడికి రాజులు రాలేదు ప్రజలకు సేవ చేయడానికి వచ్చాం. ఈ కార్పెట్ కల్చర్ అధికారులు వదలాలి. అందరం మట్టిలోనే పుట్టాం.. చనిపోయినా మట్టిలోకే పోతాం. ఆడంబరాలు అవసరం లేదు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తే చాలు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 12, జులై 2024




## ఆగస్టు 2న "తుఫాన్"

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "తుఫాన్". ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ఈరోజు ప్రకటించారు. తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్‌ను అండమాన్, డయ్యూ డమన్‌లలో జరిపారు. "తుఫాన్" సినిమా నుంచి రిలీజ్ చేసిన పాటలు, ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాకు కూడా ఇదే పాజిటివ్ రెస్పాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు మూవీ టీమ్.

## ఆగస్ట్ 2న 'తిరగబడరసామీ'



యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హెూల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు మేకర్స్. ఆగస్ట్ 2న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యురియాసిటీని పెంచాయి. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్ తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతుంది. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమరామెన్‌గా పని చేస్తున్నారు. బస్వా పైడిరెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.




## "క" మ్యూజిక్ హక్కులు సొంతం చేసుకున్న 'సారెగమ'

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". రీసెంట్‌గా అనౌన్స్ చేసిన ఈ సినిమా టైటిల్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాను శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. "క" సినిమా ఆడియో హక్కులను ప్రముఖ ఆడియో లేబుల్ 'సారెగమ' సొంతం చేసుకుంది. సామ్ సీఎస్ సంగీతాన్ని అందిస్తున్న "క" సినిమా ఆడియో మ్యూజిక్ ఫీస్ట్‌లా ఉండబోతోంది. "క" సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగు తున్నాయి. త్వరలో "క" సినిమాను తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. కిరణ్ అబ్బవరం కొంత విరామం తర్వాత చేస్తున్న "క" సినిమా అనౌన్స్ మెంట్ నుంచే పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది.



## సంక్రాంతి బరిలో వెంకటేష్, అనిల్‌రావిపూడి

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌కి సంక్రాంతి సెంటిమెంట్ ఉంది. వీరి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్‌ను పూర్తి చేసేందుకు ముగ్గురూ మూడోసారి కలిసి పనిచేస్తున్నారు.

ఎస్.వి.ఎస్ ప్రొడక్షన్ నెం. 58 సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కొద్ది రోజుల క్రితం గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్ ప్రారంభ మైయింది. ప్యాలెస్‌లో జరుగుతున్న షూటింగ్‌లో సినిమా మెయిన్‌కాస్ట్ పాల్గొంటున్నారు. మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియో వర్కింగ్ ఎట్మాస్ఫియర్‌ని చూపిస్తుంది. సినిమాలో క్రైమ్ ఎలిమెంట్స్‌ని సూచించే మ్యాసీవ్ గన్స్ సెట్‌లో చూడవచ్చు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్ లెంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్ ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



## గోల్డెన్‌జూబ్లీ హీరో బాలయ్య

-టి.ప్రసన్నకుమార్

నందమూరి బాలకృష్ణ 30.8.1974న విడుదలైన తెలుగు చిత్రం "తాతమ్మ కల"తో తన సినీ కెరీర్‌ను హీరోగా ప్రారంభించి, హీరోగా తన కెరీర్లో 50 ఏళ్ల తర్వాత కూడా, సినిమా ఇండస్ట్రీలో హ్యాట్రిక్లతో హీరోగా కొనసాగుతున్నాడు. 50 ఏళ్లుగా తెలుగు చిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన పాత్రల్లో హీరోగా కొనసాగుతున్న ప్రపంచంలోనే ఏకైక కళాకారుడు నందమూరి బాలకృష్ణ. ఆయన గోల్డెన్ జూబ్లీ సినీ హీరో. రాజకీయ రంగంలో, ఆయన వరుసగా మూడు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికైన హిందూపూర్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించారు. ఇప్పుడు సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న హైదరాబాద్లోని బసవ తారకం ఇండో-బ్రిటీష్ క్యాన్సర్ హాస్పిటల్కు ఆయన ఛైర్మన్గా ఉన్నారు. ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు ఆయన చేసిన అవిశ్రాంత కృషి మరువలేనిది, ఇక్కడ కేవలం భారతదేశం నుండి వచ్చిన రోగులు మాత్రమే కాకుండా విదేశాల నుండి వచ్చిన రోగులుకూడా చికిత్స పొందుతున్నారు. బాలకృష్ణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. సినీ పరిశ్రమలో, రాజకీయ రంగంలో ఎమ్మెల్యేగా అలాగే ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ తన సినీ కెరీర్‌కి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కె.ఎల్. దామోదర్ ప్రసాద్, తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి కార్యదర్శి మరియు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు, సునీల్ నారంగ్, తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, టి. ప్రసన్న కుమార్, కార్యదర్శి మరియు కోశాధికారి తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలచిత్ర నిర్మాతల మండలి, మరియు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిూస్ ఫెడరేషన్ 24 క్రాఫ్ట్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియచేస్తూ సినీ పరిశ్రమలోని ప్రముఖ వ్యక్తులు 01 సెప్టెంబరు 2024న తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆయనకు సన్మానం చేయబోతోందనీ, అందుకు అంగీకరించాల్సిందిగా అభ్యర్ధించారు. భారతీయ సినిమా మరియు ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ సన్మాన సభలో పాల్గొంటారు.

## 'డార్లింగ్' హండ్రెడ్ పర్సెంట్ అందరికీ నచ్చే హిలేరియస్ ఎంటర్ టైనర్



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ అశ్విన్ రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. స్ప్లిట్ పర్సనాలిటీ కామన్ గా కనిపించవచ్చు కానీ కథ, కాన్ ఫ్లిక్ట్ పరంగా ఈ రెండు డిఫరెంట్ మూవీస్. అపరిచితుడులో శంకర్ గారు లార్జ్ స్కేల్ లో సోషల్ ఇష్యూస్ ని డీల్ చేశారు. డార్లింగ్ లో హెూం ఇష్యూస్ డీల్ చేస్తున్నాం. ప్రభాస్ గారి డార్లింగ్ కల్ట్ హిట్ మూవీ. ప్రభాస్ గారిని అందరూ డార్లింగ్ అంటారని మా యూనిట్ అందరికీ తెలుసు. అయితే ఈ కథకు డార్లింగ్ అనే టైటిల్ యాప్ట్. వైఫ్ అండ్ హస్బెండ్ ప్రేమగా పిలుచుకునే పదం డార్లింగ్. మా సినిమాకి ఇది పర్ఫెక్ట్ టైటిల్. ఇప్పటివరకూ ప్రభాస్ గారి ఫ్యాన్స్ నుంచి కూడా చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా చూసిన తర్వాత ఇది పర్ఫెక్ట్ టైటిల్ అని ప్రేక్షకులే చెబుతారు. నాకు సందేశాలు ఇవ్వడం ఇష్టం వుండదు. సినిమా చూసినప్పుడు ఎంటర్ టైన్నింగ్ గా వుండాలనేది చూస్తాను. ఎంటర్ టైన్నింగ్ వుంటూనే ఒక సోషల్ రెస్పాన్స్ బిలిటీతో కూడిన సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. డార్లింగ్ కూడా అలా చేసిన సినిమానే. ఇందులో స్ప్లిట్ పర్శనాలిటీ డిస్‌ఆర్డర్ తో డీల్ చేశాం. అది సెన్సిటివ్ డిస్‌ఆర్డర్. ఆ కారణంగానే యూ/ఏ ఇచ్చారు. ఒక్క కట్ కూడా చెప్పలేదు. చాలా క్లీన్ ఫిల్మ్ ఇది. పెద్దల సమక్షంలో పిల్లలు చూడొచ్చు. సెన్సార్ బోర్డ్ వారితో పాటు ఇప్పటివరకూ సినిమా చూసిన అందరికీ డార్లింగ్ చాలా నచ్చింది. వైఫ్ అండ్ హస్బెండ్ అంటే సిమిలర్ టు లవ్ స్టోరీ. మ్యారేజ్‌ని హ్యాండిల్ చేయడంలో డిఫరెంట్ పర్స్పెక్టివ్ చూపించే కథ ఇది. డెఫినెట్‌గా అందరినీ ఎంటర్టైన్ చేస్తుంది. రాజారాణికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. రొమాంటిక్ కామెడీకి రాజరాణి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్. ఆ సినిమా నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డార్లింగ్‌లో వైఫ్ అండ్ హస్బెండ్‌కి సంబధించిన డిఫరెంట్ పర్స్పెక్టివ్ ని ప్రెజెంట్ చేస్తున్నాం. మురగదాస్ గారి ప్రొడక్షన్ లో మూడు సినిమాలకి పని చేశాను. ధనుష్ సినిమాకి కూడా పని చేశాను.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144